జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 30 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా

# తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర సచివాలయంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**అమరావతి**

వచ్చే ఏడాది జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. ఇందులో భాగంగానే రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఈనెల 15వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ఈప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ తాగునీటి బాటిళ్ళ స్థానే స్టెయిన్ లెస్ స్టీల్,గాజు సీసాలతో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం - మిగతా3లో

## వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా

# ఏపీని తీర్చిదిద్దుతా

- మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో పెట్టుబడి అవకాశాలు
- విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు
- వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉంది
- భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోంది




**విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ - మిగతా3లో



## 'ఓటు చోరీ'తోనే నాడు ఓడిపోయా..

- సిద్ధరామయ్య సెల్ఫ్ గోల్!
- "1991లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయా
- ఆ ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే ప్రతికూల ఫలితం వచ్చింది



## ఏమాత్రం సిగ్గున్నా క్షమాపణలు చెప్పాల్సిందే

- "రెండు రోజుల కిందట జరిగిన ఘటన..ప్రతీ ఒక్కరినీ బాధించింది
- మోదీ తల్లి ఒక పేద కుటుంబంలో విలువలతో బిడ్డలను పెంచింది
- అలాంటి తల్లి జీవితాన్ని అవమానించడాన్ని భారతీయులెవరూ సహించలేరు
- రాజకీయ జీవితంలో ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకొకటి లేదు

# అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఏఐ వినియోగం

### నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీలో చార్టర్డ్ ఎకౌంటెంట్లు భాగస్వాములు కావాలి

### నాలుగేళ్లలో విశాఖ రూపురేఖలు మార్చుతాం

### చార్టర్డ్ అకౌంటెంట్లకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ పిలుపు

**విశాఖపట్నం**

అసెంబ్లీ సమావేశాల్లో అర్థవంతమైన చర్చల కోసం ఏఐని వినియోగిస్తామని ఐటి, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఐసిఎఐఆధ్వర్యాన అర్థసమృద్ధి - 2025 పేరిట వైజాగ్ కన్వెన్షన్స్ లో శుక్రవారం జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతత్వంలో ఎపి లోని కూటమి ప్రభుత్వం నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీని నిర్మిస్తోంది. ఈ ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కంట్రిబ్యూటర్లుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా నిలవాలి. ప్రతి పారిశ్రామిక విప్లవానికి రెండు పార్శ్వాలు ఉంటాయి, ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త అవకాశాలను సష్టిస్తుంది, గతంలో ఐటి విప్లవం వచ్చినపుడు భారతదేశం అత్యధికంగా లబ్ధిపొందింది, అదేతరహాలో ప్రస్తుతం ఎఐ విప్లవంతో లబ్ధిపొందబోతున్నాం. రాజకీయ పార్టీగా మేం డిజిటల్ లైబ్రరీ, విశ్లేషణాత్మక - మిగతా3లో



## అందుకు భారత్-చైనా కలిసి పని చేయాలి

- ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదు
- భారత్-చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి



## పార్టీని నిలబెట్టేందుకే

# సినిమాలు చేస్తున్నా



- వైకాపావి విధ్వంసంతో కూడిన విధానాలు.. మనవి సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలు
- కార్యకర్తలతో జనసేన అధినేత పవన్ కల్యాణ్
- నలుగురు మెచ్చేవి, పదిమందికి ఉపయోగపడే అంశాలనే జనసేన పార్టీ ముందుకు తీసుకెళుతుంది
- కొన్ని సిద్ధాంతాలతో ఏర్పడిన జనసేన పార్టీ కులం పార్టీ లేదా కుటుంబ పార్టీ కాదు
- ప్రజల ఆశలను ముందుకు తీసుకెళ్లగలిగే పార్టీ

**విశాఖపట్నం**

'అక్రమ మైనింగ్, ప్రకృతి విధ్వంసం, అవినీతి వంటివి వైకాపా విధానాలైతే, సామాజిక స్పృహతో కూడిన కార్యక్రమాలు నిర్వహించడం జనసేన పార్టీ విధానాలు' అని ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'సేనతో సేనాని' రెండోరోజు కార్యక్రమానికి శుక్రవారం రాష్ట్రంలోని 25 లోక్‌సభ నియోజకవర్గాల నుంచి జనసైనికులు, వీరమహిళలు, ఇతర ప్రతినిధులు విశాఖ తరలివచ్చారు. జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నలుగురు మెచ్చేవి, పదిమందికి ఉపయోగపడే అంశాలనే జనసేన పార్టీ ముందుకు తీసుకెళుతుందన్నారు. కొన్ని సిద్ధాంతాలతో ఏర్పడిన జనసేన పార్టీ కులం పార్టీ లేదా కుటుంబ పార్టీ కాదని, ప్రజల ఆశలను ముందుకు తీసుకెళ్లగలిగే పార్టీ అని స్పష్టంచేశారు. 2008 నుంచి ఎన్నో అంశాలను చూశా. 2009లో - మిగతా2లో



## రాహుల్ సభపై

# దుమారం

- ప్రధాని మోదీ తల్లిపై కొందరు దుర్భాషలాడినట్టు ఆరోపణలు
- బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణ
- పట్నాలో రాహుల్ గాంధీపై కేసు
- రాహుల్ క్షమాపణ చెప్పాలన్న షా
- ఓటర్ అధికార్ యాత్రకు బ్రహ్మరథం అందుకే బీజేపీ కుట్రలు: కాంగ్రెస్

## సివిల్ దుస్తుల్లో..

# పోలీస్ విధులా?

- అలా వచ్చి లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తిస్తామంటే కుదరదు
- అసలు..ఇంటెలిజెన్స్ అధికారులకు లా అండ్ ఆర్డర్‌తో పనేముంది?
- వారు ఉన్నది కేవలం ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడానికే.. బనియన్లు, డ్రాయర్లు, టీ షర్ట్‌లు వేసుకుని పోలీసులమంటే ఎలా?
- సివిల్ దుస్తుల్లో వచ్చి అరెస్ట్ చేయడం 'సుప్రీం' తీర్పునకు విరుద్ధం.. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై అక్రమ కేసులో పోలీసుల తీరును ఆక్షేపించిన హైకోర్టు



## టీడీపీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి హత్యకు

# రౌడీషీటర్ల కుట్ర?



# ఏమాత్రం సిగ్గున్నా క్షమాపణలు చెప్పాల్సిందే

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కొందరు ప్రధాని మోదీ మోదీ తల్లి హీరాబెన్‌ని దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఓ వ్యక్తిని అరెస్ట్ కూడా చేశారు. ఈ పరిణామంపై బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. నరేంద్రమోదీని, మోదీ తల్లిని దూషించిన ఘటనను అమిత్ షా తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అసోం గువాహటి రాజ్‌భవన్‌లో బ్రహ్మపుత్రా వింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షా మాట్లాడుతూ.. "రాహుల్ గాంధీకి ఏమాత్రం సిగ్గున్నా.. మోదీకి, ప్రాణాలతో లేని ఆయన తల్లికి, ఈ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని క్షమాపణలు చెప్పాలి"అని డిమాండ్ చేశారు. "రెండు రోజుల కిందట జరిగిన ఘటన..ప్రతీ ఒక్కరినీ బాధించింది. మోదీ తల్లి ఒక పేద కుటుంబంలో విలువలతో బిడ్డలను పెంచింది. అలాంటి తల్లి జీవితాన్ని అవమానించడాన్ని భారతీయులెవరూ సహించలేరు. రాజకీయ జీవితంలో ఇంతకన్నా దిగజారుడు తనం ఇంకొటి లేదు. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నా. రాహుల్ గాంధీకి ఏ కొంచెం సిగ్గు మిగిలి ఉన్నా క్షమాపణలు చెప్పాలి" అని అమిత్ షా డిమాండ్ చేశారు. బీహార్‌లో తన యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ రాజకీయాలు అట్టడుగుస్థాయికి చేరాయి. ప్రతి కాంగ్రెస్ నాయకుడు మోదీపై అవమానకరమైన పదాలు ఉపయోగిస్తున్నారు. రాజకీయాల్లో ద్వేష సంస్కృతిని వ్యాప్తి చేస్తోంది కాంగ్రెస్సే. కాంగ్రెస్ ఎంత ఎక్కువ దూషణలు చేస్తే.. బీజేపీ అంత





మంచిది.. అంత ఎక్కువగా గెలుస్తుంది కూడా" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ యాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రెండ్రోజుల కిందట దర్భంగా పట్టణంలో నిర్వహించిన సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపించింది. దీనికి సంబంధించి ఆ పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. ఈ ఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు పలు అనధికారిక ఖాతాల్లో అప్‌లోడ్ అయ్యాయి. అందులో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు మోదీని హిందీలో దూషిస్తున్నట్టుగా చూపుతున్న వీడియో క్లిప్పులు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఈ పరిణామంపై కాంగ్రెస్ ఇప్పటిదాకా స్పందించలేదు.

# అందుకు భారత్-చైనా కలిసి పని చేయాలి

**టోక్యో:** భారత్, చైనా కలిసి పని చేయాల్సిన అవసరముందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత దృష్ట్యా.. ప్రపంచ ఆర్థిక క్రమానికి ఓ స్థిరత్వాన్ని తీసుకురావాలంటే ఇరుదేశాలు ముందడుగు వేయక తప్పదన్నారు. డ్రాగన్‌తో పరస్పర గౌరవం, ఆసక్తి, సున్నితత్వంతో వ్యవహరిస్తూ.. వ్యూహాత్మక, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకువెళ్లడానికి భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. జపాన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్-చైనాల మధ్య బలపడనున్న స్థిరమైన, స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు జపాన్ పర్యటన అనంతరం చైనాకు వెళ్లనున్నట్లు మోదీ తెలిపారు. గతేడాది ఓ కార్యక్రమంలో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పలు ద్వైపాక్షిక అంశాల గురించి చర్చించినట్లు పేర్కొన్నారు. పలు సవాళ్ల



పరిష్కారానికి, కమ్యూనికేషన్‌ను మెరుగుపరుచు కోవడానికి భారత్, చైనాలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**శాంతియుత చర్చలే పరిష్కారం..**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని తాను ఇరుదేశాలకు సూచించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. యుద్ధం వల్ల ఇరుదేశాలు పాలన, వాతావరణం, ఆహారం, ఇందన భద్రత, ఆర్థిక ఒత్తిడి వంటి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని.. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ చర్యలు ఆయా దేశాల అభివృద్ధిపైనా తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. కాబట్టి పుతిన్, జెలెన్‌స్కీ స్వయంగా చర్చించుకొని ఓ ఒప్పందానికి రావాలని సూచించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న మోదీ ఆ దేశ ప్రధాని ఇషిబాతో భేటీ కానున్నారు. ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడి నుంచి ప్రధాని మోదీ నేరుగా చైనా (%వీశీఱ జప్త్రఱఖ ఎఱంఈ%) వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1వ తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల అనంతరం ప్రధాని మోదీ చైనాను సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# మూడు లక్షల ఓటర్లకు ఈసీ నోటీసులు


**ంంంం**బీహార్ ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మరో మలుపు తీసుకుంది. తాజాగా భారత ఎన్నికల కమిషన్(ఈసీఐ) బీహార్‌లో ఉంటున్న మూడు లక్షల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసింది. వీరు బంగ్లాదేశ్, నేపాల్, ఆఫ్ఘనిస్తాన్‌కు చెందినవారిగా అనుమానిస్తూ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ)నోటీసులను పంపారు. రాష్ట్రంలో కొన్ని లక్షల మంది ఓటరు సవరణల కోసం సమర్పించిన పత్రాలలో వ్యత్యాసాలు కనిపించిన దరిమిలా వారికి ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తం మూడు లక్షలమంది ఈ తరహా నోటీసులు అందుకున్నారు. వారి పత్రాలలో వ్యత్యాసాలు ఎందుకు ఉన్నాయో వివరించేందుకు వారికి ఈసీఐ ఏడు రోజులు గడువు ఇచ్చింది. 'మూడు లక్షల మంది ఎస్ఐఆర్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేరు నమోదు చేసుకున్నారు. అయితే వారి పత్రాల పరిశీలనలో వ్యత్యాసాలు కనిపించాయి. దీంతో క్షేత్ర స్థాయిలో తనిఖీలు జరిగాయి. ఫలితంగా వీరు బంగ్లాదేశ్, మయన్మార్ లేదా నేపాల్ నుండి వచ్చి ఉండవచ్చనే అనుమానాలు నెలకొన్నాయని అని ఒక అధికారి మీడియాకు తెలిపారు. ఈసీ నోటీసులు పంపి, వివరణ కోరిన ఓటర్లలో అత్యధికులు తూర్పు చంపారణ్, పశ్చిమ చంపారణ్, మధుబని, కిషన్‌గంజ్, పూర్ణియా, కతిహార్, అరారియా సుపాల్ జిల్లాలకు చెందినవారున్నారు. ఈసీఐ భారీ సంఖ్యలో ఓటర్లకు



నోటీసులు జారీ చేసిన దరిమిలా, బీజేపీ దీనిపై స్పందిస్తూ, ఈ ప్రాంతం బంగ్లాదేశీయులు, రోహింగ్యాల అక్రమ వలసలకు కేంద్రంగా ఉందని ఆరోపించింది. కాగా ఎన్నికల జాబితాపై కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై వివిధ రాజకీయ పార్టీలు అభ్యంతరాలను వ్యక్తం చేశాయి.

## అమెరికాలో మాదిరిగా 'సరిహద్దు గోడ' కావాలా?- కేంద్రానికి సుప్రీం ప్రశ్న

ఇంటర్నెట్ డెస్క్: దేశంలో అక్రమ వలసదారులను అడ్డుకునేందుకు అమెరికాలో మాదిరిగా సరిహద్దు గోడ కట్టాలనుకుంటున్నారా? అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జాతీయ భద్రత, దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలు ఇమిడి ఉన్నప్పటికీ.. భారతీయులు పొరుగు దేశాలతో భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని పంచుకుంటున్నారన్నారని పేర్కొంది. సరిహద్దుల ద్వారా వేరుగా ఉన్నా.. ఒకే భాష మాట్లాడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అభిప్రాయపడింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏంటనే విషయాన్ని తెలియజేయాలన్నది. వలసదారులను అక్రమంగా నిర్బంధించి పంపించి వేస్తున్నారన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలీల ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా బెంగాలీ మాట్లాడే వారిని తీసుకెళ్లి బలవంతంగా బంగ్లాదేశ్‌కు పంపిస్తున్నారని పిటిషన్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఆరోపించారు. జాతీయత నిర్ధరణ అయ్యే వరకూ పంపించకుండా వలసదారులకు ఉపశమనం కలిగించాలని కోరారు. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్



తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. బెంగాలీ మాట్లాడే వలసదారులను బంగ్లాదేశ్ పౌరులుగా అనుమానిస్తూ నిర్బంధిస్తున్నారని ఆరోపిస్తూ పశ్చిమ బెంగాల్ వెల్ఫేర్ బోర్డు దాఖలు చేసిన పిటిషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధిత పార్టీలు ఎవరూ కోర్టు ముందు హాజరు కాలేదన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. వనరుల కొరత కారణంగా వాళ్లు న్యాయస్థానానికి రాకపోయి ఉండవచ్చని అభిప్రాయపడింది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడిన మెహతా.. అమెరికా వ్యక్తులకు సాయం చేయడంతోపాటు కోర్టును ఆశ్రయించడంలో వారికి ఇటువంటి ప్రజాస్ఫూర్తి కలిగిన వ్యక్తులు తప్పకుండా సాయం చేయాలని అన్నారు. ఇందుకు జస్టిస్ బాగ్చీ స్పందిస్తూ.. భారత్‌లోకి అక్రమ వలసదారులు ప్రవేశించకుండా అడ్డుకోవాలంటే అమెరికాలో మాదిరిగా సరిహద్దు గోడ కట్టాలనుకుంటున్నారా? అని సొలిసిటర్ జనరల్‌ను ప్రశ్నించారు. దీనికి మెహతా బదులిస్తూ.. అటువంటిదేమీ లేదన్నారు. అయితే, పిటిషనర్ ఆరోపిస్తున్నప్పటికీ.. వీటికి సంబంధించి కచ్చితమైన ఫిర్యాదులేమీ లేవని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ భద్రత, దేశ సమగ్రతకు సంబంధించిన అంశాలు ఇందులో ఇమిడి ఉన్నప్పటికీ.. బెంగాలీ, పంజాబీ భాషలు మాట్లాడే భారతీయులు పొరుగుదేశాలతో భాషా, సాంస్కృతిక వారసత్వాన్ని పంచుకుంటున్నారని, సరిహద్దుల ద్వారా వేరుగా ఉన్నా, ఒకే భాష మాట్లాడుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయడంతోపాటు, వీరిని వెనక్కి పంపించేందుకు అనుసరిస్తున్న ప్రామాణిక నిర్వహణ విధానాలు ఏంటనే విషయాన్ని తెలియజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ కేసులో గుజరాత్ ప్రభుత్వాన్ని కూడా పార్టీగా చేర్చుతున్నట్లు సుప్రీం ధర్మాసనం వెల్లడించింది.

## 'ఓటు చోరీ'తోనే నాడు ఓడిపోయా..



**ఇంటర్నెట్ డెస్క్:** 'ఓటు చోరీ' పేరుతో భాజపాతో పాటు ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేస్తోన్న కాంగ్రెస్.. బిహార్‌లో 'ఓట్ అధికార్ యాత్ర' చేపట్టింది. ఇదే సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీని చిక్కుల్లో పడేలా చేశాయి. గతంలో జేడీఎస్ అభ్యర్థిగా తాను ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయానని, దానికి ఓట్ల చోరీనే కారణమంటూ వ్యాఖ్యానించారు. దీంతో ముఖ్యమంత్రి తన సొంత పార్టీ తీరును బయటపెట్టారని భాజపా కౌంటర్ ఇచ్చింది. "1991లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయా. ఆ ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే ప్రతికూల ఫలితం వచ్చింది. దానిపై అడ్వకేట్ రవి వర్మ ద్వారా కేసు కూడా దాఖలు చేశా. ఆయన పైసా తీసుకోకుండా నా తరఫున పోరాడారు" అని సిద్ధరామయ్య వివరించారు. రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్‌గా చేసిన రవివర్మ కుమార్ సన్మాన కార్యక్రమంలో సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు సొంత పార్టీని చిక్కుల్లో పడేశాయి. 1991 లోక్‌సభ ఎన్నికల్లో జేడీఎస్ అభ్యర్థిగా సిద్ధరామయ్య పోటీ చేయగా.. కాంగ్రెస్ తరఫున బసవరాజ్ పాటిల్ అన్వారీ పోటీ చేశారు. సుమారు 11వేల ఓట్ల మెజార్టీతో బసవరాజ్ గెలుపొందారు. ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే తాను ఓడిపోయానని ఆరోపించిన సిద్ధరామయ్య.. ఆ ఎన్నికల తీర్పును కర్ణాటక హైకోర్టులో సవాల్ చేశారు. కౌంటింగ్ అధికారులు దాదాపు 22వేల ఓట్లను చెల్లనివిగా ప్రకటించడంతోనే తాను ఓడిపోయాయని, లేదంటే అదే మెజార్టీతో గెలిచేవాడినని అప్పట్లో పేర్కొన్నారు.

**భాజపా విమర్శలు..**

సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలను భాజపా ప్రధానంగా ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ 'ఓటు చోరీ'పై గతంలో పోరాటం చేసిన వ్యక్తి.. అదే కాంగ్రెస్ తరఫున 'ఓట్ అధికార్' యాత్రలో పాల్గొనడం విడ్డూరమని పేర్కొంది. అప్పుడు బ్యాలెట్ పేపర్లపై, ఇప్పుడు ఓటరు జాబితాపై ఆరోపణలు చేస్తున్నారంటూ భాజపా సీనియర్ నేత అమిత్ మాలవీయ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు.

## భారత్‌లో సీఎన్‌జీ నెట్‌వర్క్ విస్తరిస్తోంది

## 2030 నాటికి భారత్‌లో 18వేల సీఎన్‌జీ స్టేషన్లు



క్లీన్ ఎనర్జీ కింద భారత్‌లో 2030 నాటికి సీఎన్‌జీ స్టేషన్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని.. దాంతో మొత్తం 18వేలకు చేరుతాయని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వెల్లడించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో వన్ నేషన్, వన్ గ్యాస్ గ్రిడ్ పథకం కింద సాధించిన విజయాలను హైలైట్ చేశారు. 2014లో దేశంలో కేవలం 738 సీఎన్‌జీ స్టేషన్లు మాత్రమే ఉన్నాయని.. ఈ సంఖ్య నేడు 8,150కి పెరిగిందన్నారు. బస్సులు, ఆటోలు, కార్లకు సరసమైన, స్వచ్ఛమైన ఇంధనంతో శక్తిని అందిస్తోంది. 2030 నాటికి ఈ నెట్‌వర్క్ 18వేలకుపైగా స్టేషన్లకు విస్తరిస్తుందన్నారు. గత దశాబ్దంలో పట్టణ గ్యాస్ పంపిణీ నెట్‌వర్క్ అపూర్వమైన విస్తరణను చూసిందని మంత్రి పేర్కొన్నారు. 2014లో కేవలం 55 భౌగోళిక ప్రాంతాలకే పరిమితమైన నెట్‌వర్క్ ఇప్పుడు 307 ప్రాంతాలకు విస్తరించిందని.. ఇది దాదాపు మొత్తం దేశాన్ని కవర్ చేస్తుందన్నారు. జనాభాలో 99 శాతం, భూభాగంలో 96 శాతానికి చేరుకుందన్నారు. ప్రస్తుతం 1.52 కోట్ల గృహాలు పైప్డ్ సహజ వాయువు (%ూచీ+%)తో అనుసంధానమయ్యాయని.. దాంతో వంటశాలలు సురక్షితంగా, శుభ్రంగా ఉంటాయన్నారు. ఈ వ్యవస్థకు గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ వెన్నెముకలాంటిదని పేర్కొన్నారు. ప్రస్తుతం పైప్‌లైన్‌లు 25,429 కిలోమీటర్ల విస్తరించాయని.. నిర్మాణ పనులు కొనసాగుతున్నందున 2030 నాటికి 33,475 కిలోమీటర్లకు విస్తరిస్తాయని భావిస్తున్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ వ్యవస్థ తీరప్రాంతాల నుంచి మారుమూల పట్టణాలకు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేయడాన్ని నిర్ధారిస్తుంది. దేశం కూడా గ్రీన్ ఇంధనం వైపు కదులుతోందని కేంద్రమంత్రి పూరీ చెప్పారు. ఇప్పటివరకు 113 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ప్రారంభమయ్యాయని.. మరో 78 ప్లాంట్లు పైప్‌లైన్‌లో ఉన్నాయన్నారు. గత సంవత్సరం దాదాపు 42,800 టన్నుల సీబీజీని సేకరించారని.. ఈ సంవత్సరం బ్లెండింగ్ లక్ష్యాన్ని ఒకశాతంగా నిర్ణయించారు. దీనిని 2028 నాటికి 5 శాతానికి పెంచనున్నారు. ప్రభుత్వ డేటా ప్రకారం.. జూన్ 2025 నాటికి భారతదేశ మొత్తం స్థాపిత సామర్థ్యం 476 గిగావాట్లకు చేరుకుంది. ఇందులో 240 గిగావాట్లు థర్మల్ విద్యుత్ నుంచి వస్తాయి. ఇది మొత్తం ఉత్పత్తిలో 50.52 శాతం. శిలాజేతర ఇంధన వనరులు 235.7 గిగావాట్లు. మొత్తం సామర్థ్యంలో 49 శాతం దోహదం చేస్తాయి. ఇందులో 226.9 %+ఔ% పునరుత్పాదక శక్తి, 8.8 %+ఔ% అణుశక్తి ఉండగా.. గ్యాస్ ఆధారిత విద్యుత్ మొత్తం సామర్థ్యంలో 20 %+ఔ% దోహదపడుతుంది. గత పదకొండు సంవత్సరాలలో భారతదేశం పునరుత్పాదక ఇంధన రంగంలో గణనీయమైన పురోగతి సాధించింది. %జూూ%26 నిబద్ధతకు అనుగుణంగా 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుంచి 500 %+ఔ% స్థాపిత సామర్థ్యాన్ని సాధించడానికి ఇంధన మంత్రిత్వ శాఖ కృషి చేస్తున్నది.

## బెయిల్ విచారణ 21 సార్లు వాయిదా..!

**అలహాబాద్ హైకోర్టుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీం..!**

అలహాబాద్ హైకోర్టుపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ 21 సార్లు వాయిదా కేసులో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఎన్‌వీ అంజరియా, జస్టిస్ అలోక్ ఆరాధేలతో కూడిన ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసులను త్వరగా పరిష్కరించాలని, ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించాలని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంకోర్టు కోర్టు కోరింది. పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసులను విచారించి.. త్వరగా పరిష్కరించాలని తాము పదే పదే చెప్పినట్లుగా ధర్మాసనం పేర్కొంది. ప్రస్తుతం నిందితుడికి బెయిల్ మంజూరు చేయడానికి కోర్టు నిరాకరించినప్పటికీ, రాబోయే విచారణ తేదీ రోజున హైకోర్టు కేసును పరిష్కరించాలని స్పష్టం చేసింది. కుల్‌దీప్ అనే వ్యక్తి బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ 21 సార్లు వాయిదా పడిందని.. మళ్లీ రెండునెలల తర్వాత విచారణకు వస్తుందని పిటిషన్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల ఒక నిందితుడికి బెయిల్ మంజూరు చేసిన కేసును 43 సార్లు వాయిదా వేసినట్లు న్యాయవాది ప్రస్తావించగా.. స్వయంగా పరిశీలించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తాను వ్యక్తిగతంగా అభ్యర్థించానని సీజేఐ తెలిపారు. 'ఈ కేసులో బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరిస్తూ.. కనీసం తదుపరి విచారణ తేదీన హైకోర్టు ఈ విషయంపై బెయిల్ పిటిషన్‌పై తన ఉత్తర్వులను ప్రకటిస్తుందని చెప్పనవసరం లేదు' అని ధర్మాసనం పేర్కొంది. పిటిషన్ అసంతృప్తిగా ఉంటే.. మళ్లీ సుప్రీంకోర్టుకు రావొచ్చని సీజేఐ తెలిపారు. బెయిల్‌పై విచారణను వాయిదా వేసే ధోరణిని సీజేఐ ఇటీవల ఖండించారు. సీబీఐ కేసుల్లో మూడున్నర సంవత్సరాలకుపైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టులో 43 సార్లు బెయిల్ పిటిషన్ వాయిదా పడింది. ఆగస్టు 25న కోర్టు రామ్‌నాథ్ మిశ్రా అలియాస్ రామనాథ్ మిశ్రా విజ్ఞప్తిని అంగీకరించి.. ఇతర కేసులోనూ అవసరం లేకపోతే అతన్ని విడుదల చేయాలని ఆదేశించింది

# క్షమించేదే లే...



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనలో చాలా మార్పు కనిపిస్తుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకెళ్లడంలో దృష్టి పెట్టడం పక్కన పెడితే మిగిలిన విషయాల్లో ఆయన ఖచ్చితంగా వ్యవహరిస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు మూడు దఫాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తీసుకోని రాజకీయ పరమైన నిర్ణయాలు ఈ సారి మాత్రం తీసుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ ఏమైనా తప్పులు చేస్తే వెంటనే చర్యలకు దిగేవారు కాదు. దానిపై సాగదీసేవారు. నాడు సోషల్ మీడియా ప్రభావం కూడా తక్కువగా ఉండటంతో అటువంటి ఘటనలపై నిజనిర్ధారణ కమిటీలను వేసేవారు. పార్టీ వారినే పంపి అందులో నిజాలను తెలుసుకునే ప్రయత్నం చేసేవారు. అయితే అంతకు ముందు అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న పోచారం శ్రీనివాస రెడ్డిని మంత్రి పదవి నుంచి తప్పించారు. అంతే తప్ప మంత్రులు, ఎమ్మెల్యేలపై తీసుకున్న చర్యలు చాలా తక్కువనే చెప్పాలి. ఎక్కువగా పార్టీ క్రమశిక్షణ కమిటీ, నిజనిర్ధారణ కమిటీలను నియమించి కాలయాపన చేస్తూ ఆ ఘటన మర్చిపోయిన తర్వాత షరా మామూలయ్యేది. కానీ ఇప్పుడు అలా కాదు. వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఒక్క క్షణం కూడా ఆలోచించడం లేదు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల విషయం తెలిసిన వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత తాజాగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై కేసు నమోదు చేయించారు. ఇలాంటి పరిస్థితులు గతంలో ఉండేవి కావని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. ఇక గతంలో ప్రజా సమస్యలపై ఎవరైనా ఆందోళనలు చేసినా వెంటనే స్పందించే వారు కాదు. అలాగే విపక్ష నేతలు వెళ్లి అక్కడ పర్యటనలు చేసినా పట్టించుకునే వారు కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు ఛార్జీల పెంపుదలపై ఆయన కఠినంగా వ్యవహరించారు నాడు. కానీ నేడు అలా కాదు. ఏ మాత్రం నిరసనలు, ఆందోళనలు కనిపించినా వెంటనే చంద్రబాబు రియాక్ట్ అవుతున్నారు. మిరప, పొగాకు, చిత్తూరు మామిడి రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో విపక్ష నేత అక్కడ పర్యటనలకు చేయకముందే ఆ సమస్యపై స్పందించారు. తాజాగా దివ్యాంగులను నెలకు పదిహేను వేల రూపాయల పింఛన్లు తొలగించారన్న ఆరోపణల నేపథ్యంలో ఆందోళనకు దిగితే వెంటనే స్పందించి అర్హులైన అందరికీ ఇస్తామని ఆయనే చెప్పారు. ఇక స్మార్ట్ మీటర్ల విషయంలోనూ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు కమర్షియల్ భవనాలకే పరిమితం చేయడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. చంద్రబాబులో వచ్చిన ఈ మార్పు చూసిన పార్టీ సీనియర్ నేతలు మాత్రం ఆశ్చర్యపోతున్నారు

దసరాకు 6 లక్షల మందికి గృహప్రవేశాలు

. దసరా పండగకు భారీ బహుమతి ఇచ్చేందుకు సిద్ధమయింది. మూడు లక్షల ఇళ్ల లో గృహప్రవేశాలు చేయాలని నిర్ణయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరసగా సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించింది. ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాలం పూర్తి కావడంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ఆదరిభామానాలను చూరగొనే ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా ఈ దసరా పండగ నాడు మూడు లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు చేయించాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.దసరాకు మూడు లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు చేయించడంతో పాటు రానున్న సంక్రాంతి నాటికి మరో రెండు లక్షల ఇళ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులకు చంద్రబాబు ఆదేశించారు. అంటే ఈ ఏడాది దాదాపు ఐదు లక్షల మంది ఇళ్లులేని పేదలకు సొంత ఇంటి కల సాకారమవుతుందని భావిస్తున్నారు. సొంత ఇంటికోసం కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న పేదలకు ప్రభుత్వం తీపికబురు అందించినట్లయింది. వేగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పది లక్షల మందికి సొంత ఇళ్లను సమకూర్చాలన్న ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఉంది. . ఇందుకు అనుగుణంగా కేటగిరీలుగా విభజించి వాటిని పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో జరిపిన సర్వే ప్రకారం ఇప్పటి వరకూ ఆరు లక్షల మందికి సొంత ఇళ్లు కావాలని తేలింది. దీంతో వచ్చే ఏడాదికి ఆరు లక్షల మందికి సొంత ఇళ్లను అందించేలా ప్రణాళికలను రూపొందించారు. ఈ మేరకు అధికారులు పనులను ముమ్మరంపూర్తి చేశారు. ఇప్పటికే అనేక గృహాలు నిర్మాణానికి తుది దశకు చేరుకున్నాయి. మరికొన్నింటిలో చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి దసరా నాటికి పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అదే సమయంలో నిధులకు సంబంధించిన ఇబ్బందులు కూడా లేకపోవడంతో గృహ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

# పవర్ వాడేసుకుంటున్న మోషే రాజు

**విజయవాడ :** ఏపీలో కూటమి ప్రభుత్వం దూకుడు మీద ఉంది. దూకుడు నిర్ణయాలు తీసుకుంటుంది. రాజకీయంగా కూడా అత్యంత బలంగా ఉంది. కేంద్ర ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. కూటమి అంటేనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భయపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక నేత మాత్రం టిడిపి కూటమికి లెక్కచేయడం లేదు. డోంట్ కేర్ అంటూ తేల్చి చెబుతున్నారు. కూటమికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం లేదు సరి కదా.. ఏకంగా ప్రభుత్వాన్ని ఢీకొట్టేలా వ్యవహరిస్తున్నారు. పోనీ పవర్ ఫుల్ నాయకుడు అనుకుంటే అది కాదు. వైసిపి పట్ల అంత అభిమానం ఎందుకంటే.. జగన్ పిలిచి మరి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇంతకీ ఎవరా నేత? అంటే.. మండలి చైర్మన్ కొయ్య మోసేన్ రాజు.తాజాగా శాసనమండలి కార్యదర్శి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీ పదవి పొందిన జయ మంగళం వెంకటరమణ కొద్ది నెలల కిందట జనసేనలో చేరారు. వైసిపి ద్వారా తనకు వచ్చిన ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాను మండలి చైర్మన్ మోసేన్ రాజు ఆమోదించడం లేదు. నెలల తరబడి పెండింగ్లో పెట్టారు. దీంతో జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం శాసనమండలి కార్యదర్శికి నోటీసులు ఇచ్చింది. దీంతో మండలి చైర్మన్ మోసేన్ రాజు వ్యవహార శైలి మరోసారి చర్చకు వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దారుణ



పరాజయం ఎదురయింది. ఆ పార్టీకి చెందిన కీలక నేతలు సైతం బయటకు వెళ్ళిపోయారు. ప్రస్తుతం మద్యం కుంభకోణంలో జగన్ పేరు సైతం వినిపిస్తోంది. ఇటువంటి సమయంలో కూడా మండల చైర్మన్ మోసేన్ రాజు కఠినంగా వ్యవహరిస్తుండడం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండడం మాత్రం చర్చకు దారితీస్తోంది.మండలి చైర్మన్ మోసేన్ రాజు గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు మోసేన్ రాజు. 1987లో భీమవరం పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలిచారు. వరుసగా నాలుగుసార్లు కౌన్సిలర్ అయ్యారు. 2009లో కొవ్వూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పట్లో పశ్చిమగోదావరి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కానీ జగన్ పిలుపుమేరకు 2010లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉండి శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జిగా కూడా వ్యవహరించారు. 2021 జూన్ 14న ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అదే ఏడాది నవంబర్లో మండలి చైర్మన్గా మోసేన్ రాజును నియమించారు జగన్మోహన్ రెడ్డి. ఏకంగా క్యాబినెట్ హోదా కల్పించారు. ఆ కృతజ్ఞతతోనే ఎన్ని రకాల ఒత్తిళు ఎదురైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించడం లేదు. ఆమోదించిన మరుక్షణం ఓ ఆరు ఎమ్మెల్సీ స్థానాలు టిడిపి కూటమి ఖాతాలో పడతాయి.ప్రస్తుతం మండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత కొనసాగుతోంది. గత ఎన్నికల ఫలితాలు వచ్చిన సమయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జాఖియా ఖానం, జయ మంగళం వెంకటరమణ వంటి వారు రాజీనామా చేశారు. కేవలం కూటమి ఖాతాల్లో ఎమ్మెల్సీ పదవులు పడేందుకే వీరంతా రాజీనామా బాట పట్టారు. అయితే దీనిని గ్రహించిన మండలి చైర్మన్ మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించడం లేదు. అందుకే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు శాసనమండలి కార్యదర్శికి నోటీసులు జారీచేసింది. దీనికైనా మూసేన్ రాజు స్పందిస్తారో? లేదో? చూడాలి.

# వచ్చేస్తున్న ఫ్యామిలీ కార్డులు

**గుంటూరు :** ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 15 నెలలు అవుతోంది. పాలనతో పాటు సంక్షేమ పథకాలను పట్టాలు ఎక్కించారు ఏపీ సీఎం చంద్రబాబు. ఈ తరుణంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డ్, ఆధార్ కార్డు మాదిరిగా.. ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని నిర్ణయించారు. స్వయంగా ఆ విషయాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వాస్తవానికి సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలకు వ్యతిరేకం అని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ అందుకు విరుద్ధంగా వ్యవహరించారు చంద్రబాబు. పాలనను గాడిలో పెడుతూనే.. సంక్షేమ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు. అధికారంలోకి వచ్చింది మొదలు సంక్షేమ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచి.. తనకంటూ ఒక కొత్త ముద్రను చాటుకున్నారు చంద్రబాబు. గతానికి భిన్నంగా వ్యవహరించారు. మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ మొత్తాన్ని ఏకకాలంలో నాలుగు వేల రూపాయలకు పెంచి చూపించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అసలు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చారని ప్రత్యర్థులు ప్రచారం చేశారు. కానీ దానిని సుసాధ్యం చేసి చూపించారు చంద్రబాబు.చంద్రబాబు ట్రాక్ రికార్డును చూసుకుంటే పాలనాపరంగా ముద్ర చాటుకున్నారే తప్ప సంక్షేమ పథకాల విషయంలో.. పెద్దగా ప్రభావం చూపింది తక్కువ. కానీ 2019, 2024 మధ్య జరిగిన పరిణామాలు ఆయనలో మార్పుకు కారణమయ్యాయి. ప్రజలు అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కోరుకుంటున్నట్లు అర్థమైంది. అందుకే అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. అందులో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలకు



ప్రాధాన్యం ఇచ్చారు. అయితే చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకే ఈ తరహా హామీలు ఇచ్చారని అంతా భావించారు. చివరకు సొంత పార్టీ శ్రేణులతో పాటు కూటమి పార్టీల శ్రేణులు కూడా అలానే భావించాయి. కానీ అనూహ్యంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ప్రారంభించారు చంద్రబాబు. ముఖ్యంగా పింఛన్ మొత్తాన్ని 3,000 నుంచి 4 వేల రూపాయలకు పెంచిన ఘనత చంద్రబాబుదే. అంతకుముందు జగన్మోహన్ రెడ్డి ఏడాదికి రూ.250 పెంచుకుంటూ పోతూ.. మూడు వేల రూపాయలకు చేరుకున్నారే తప్ప.. ఏకకాలంలో పెంచలేకపోయారు. కానీ చంద్రబాబు మాత్రం మూడు వేల రూపాయల నుంచి ఏకకాలంలో 4వేల రూపాయలకు పెంచారు. మూడు నెలల బకాయిని సైతం అందించారు. అంతటితో చంద్రబాబు సంక్షేమం ఆగలేదు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆపై అన్న క్యాంటీన్ల ప్రారంభం వంటి పథకాలను అమలు చేశారు.అయితే చంద్రబాబు అమలు చేసిన పథకాల విషయంలో ప్రత్యర్థులు విరుద్ధంగా ప్రచారం చేశారు. ప్రధాన పథకాలను విస్మరించి.. తక్కువ ఖర్చుతో కూడిన పథకాలను మాత్రమే అమలు చేశారని ఆరోపణలు చేశారు. అందుకే చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రధానమైన పథకాలకు శ్రీకారం చుట్టారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయల చొప్పున సాయం అందించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి కేంద్రం అమలు చేసిన పీఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలు అందించగలిగారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం సైతం మొదలుపెట్టారు. ఏకకాలంలో 5 ఏపీఎస్ఆర్టీసీ సర్వీసుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు. తద్వారా సూపర్ సిక్స్ పథకాల్లో దాదాపు అన్ని పథకాలను అమలు చేశారు. ఇప్పుడు రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులు కింద మార్చి అందించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు ఇన్ని చేసిన చంద్రబాబు.. వారు గుర్తించే విధంగా సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి ఎంత వర్తించిందో తెలియజెప్పే విధంగా ఫ్యామిలీ కార్డ్ అందించాలని నిర్ణయించారు. ఒకవైపు అభివృద్ధి.. మంచి పాలన అందించి.. ఇప్పుడు ఫ్యామిలీ కార్డు ద్వారా ప్రతి కుటుంబం ఎంత లబ్ధి పొందిందో.. వారికి తెలియజెప్పే విధంగా తాజాగా ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం.

## వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా ఏపీని తీర్చి దిద్దుతా

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోందని అన్నారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం తెలిపారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్ గా ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే విస్తతమైన మౌలిక సదుపాయాలు కూడా ఏపీ సొంతమని పెట్టుబడి దారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతి దారులు, నిపుణులు హాజరయ్యారు.

## ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

-మొదటిపేజీ తరువాయి

3వ భవనంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రారంభించారు.ఒక సారి వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్)ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ స్టీల్ లేదా గాజు సీసాల్లోనే మంచినీటిని తాగాలని ఉద్యోగులు అందరికీ ఉచితంగా స్టెయిన్ లెస్ స్టీల్ మంచినీటి బాటిళ్ళను పంపిణీ చేయడం జరిగింది.బయటి నుండి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళు,ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు.ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సిఆర్డిఏ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా 8ఆర్వో(రివర్సు ఆస్మోసిస్)ప్లాంట్లను ఏర్పాటు చేయడంతోపాటు 32 వాటర్ డిస్పెనింగ్ యూనిట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సిఎస్ విజయానంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన ఎపి సచివాలయంలో ఈనెల 15 వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించామని దశల వారీగా రాష్ట్రం అంతటా దీనిని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.వచ్చే ఏడాది జూన్ 5వతేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన పునరుద్ఘాటించారు.దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేర్కొన్నారు. ఆర్వో ప్లాంటులు లేదా వాటర్ డిస్పెన్సింగ్ యూనిట్ల నుండి ఉద్యోగులు వారికి పంపిణీ చేసిన స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిళ్ళతో ఉచితంగా మంచినీరు తీసుకోవచ్చుని సిఎస్ విజయానంద్ తెలిపారు.ఎపి సచివాలయం లోని ప్రతి భవనం,అసెంబ్లీ భవనంలోను ఒక్కొక్కటి గంటకు 1000 లీటర్ల మంచినీటిని అందించే విధంగా 8 ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 500 మిల్లీ లీటర్ల వివిధ బ్రాండ్ల మంచినీటి ప్లాస్టిక్ బాటిల్ ఖరీదు 8 రూ.లు ఉండగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు ద్వారా కేవలం బాటిల్ 3రూ.లకే అందించడం జరుగు తుంది.క్యాంటీన్ లో కూడా పూర్తిగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళను నిషేధించగా ఈఆర్వో ప్లాంట్ల ద్వారా 500 మిల్లీలీటర్ల బాటిల్ ను 3రూ.లకే క్యాంటీన్ కు సరఫరా చేయనున్నారు. కార్యక్రమంలో ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్,జిఏడి ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,స్వఛ్చాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఏఐ వినియోగం

-మొదటిపేజీ తరువాయి



సమాచారం కోసం ఎఐ వినియోగిస్తున్నాం, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఎఐ టూల్ ను ఉపయోగిస్తాం. ఎఐ ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కషిచేస్తున్నాం. ఒకే రాజధాని, అభివద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశం జిల్లాలో సిబిజి, గుంటూరు%-% కష్ణా జిల్లాలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, లాజిస్టిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యత నిస్తున్నాం. ఇఅ లు (చార్టర్డ్ అకౌంటెంట్స్) నైతికతతో మెరుగైన పాలసీలను అమలు చేయడంలో మాకు సహాయం అందించాలి. పాలసీలను సరైన దిశలో నడిపించడంలో, అభివద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి.

సిఎలు ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసడర్గా నిలవాలి. టారిఫ్ వార్ కారణంగా భారత్ నష్టపోకుండా కొత్త మార్కెట్లను అన్వేషించాలి. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తూ మనమిత్ర ద్వారా 700రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. పరిపాలన వ్యవహారాల్లో ఎఐ వినియోగానికి సంబంధించి టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఒప్పందం చేసుకున్నాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మేం ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపులో చేరి మీవంతు సూచనలు, సలహాలు అందించండి. మీరు కేవలం రికార్డు కీపర్లు మాత్రమే కాదు... భారతదేశ నిర్మాణ రూపశిల్పులు. విశ్వసనీయమైన గణాంకాలు ఉన్న దేశం అన్నివిధాల అభివద్ధి సాధిస్తుంది. ఆ విశ్వాసానికి ప్రతిరూపం ఆడిటర్లు. ఈ సమావేశాన్ని సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నంలో జరపడం సముచితమైన నిర్ణయం. ఆంధ్రప్రదేశ్ కు డీప్ వాటర్ పోర్టు, ఐటి, ఫార్మా, మెడిటెక్ పరిశ్రమలు మణిహారం లాంటివి. చంద్రబాబుగారి విజన్ ప్రకారం విశాఖపట్నం అభివద్ధి చెందితే యావత్ ఆంధ్రప్రదేశ్ అభివద్ధి సాధిస్తుంది. నేడు విశాఖపట్నం సిటీ ఆఫ్ డెస్టినీ మాత్రమే కాదు... ప్రపంచస్థాయి ఫైనాన్స్, ఇన్నొవేషన్, టెక్నాలజీకి కేంద్రబిందువుగా రూపుదిద్దుకుంటోంది. ఐసిఎఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్ విశాఖపట్నం వారు కావడం ఆంధ్రప్రదేశ్ లోని సిఎలకు గర్వకారణం. క్రమశిక్షణతో కూడిన ఉత్తమ నాయకత్వానికి ఎల్లలు ఉండవనడానికి ఆయన సాధించిన విజయమే నిదర్శనం. సంపదసష్టి మార్గాలను అన్వేషించండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసిఎఐ ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, సదరన్ రీజియన్ వైస్ చైర్మన్ ముప్పాళ్ళ సుబ్బారావు, ఐసిఎఐ విశాఖ బ్రాంచి ప్రతినిధులు అందవరపు శ్రీధర్, రామానాయుడు, పట్నాల లోకేష్, ఉజ్వల, లీలా వరప్రసాద్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# చిన్న పరిశ్రమలతోనే ఆర్థికాభివృద్ధి

ఆగస్టు 30వ తేదీని భారత దేశంలో చిన్న పరిశ్రమల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ ఆర్థిక వ్యవస్థలో చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ప్రాధాన్యాన్ని గుర్తించి వాటి అభివృద్ధి, సవాళ్లు, అవకాశాలపై చర్చించుకునే సందర్భమిది. చిన్న పరిశ్రమలు కేవలం ఉత్పత్తి యూనిట్లుగానే కాకుండా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తూ గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయి. స్వదేశీ ఉత్పత్తుల ఆధారంగా దేశ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే ప్రధాన ఆధారంగా నిలుస్తాయి. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం ఆత్మనిర్భర దిశగా పయనించే క్రమంలో చిన్న పరిశ్రమల ప్రాముఖ్యత మరింత పెరిగింది. పెద్ద పరిశ్రమలకు విస్తారమైన మూలధనం, ఆధునిక యంత్రాంగం అవసరమవుతుంటే చిన్న పరిశ్రమలు తక్కువ పెట్టుబడితో పరిమిత వనరులను వినియోగించి స్థానిక అవసరాల కనుగుణంగా అభివృద్ధి చెందగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అందువల్లే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్న స్థాయి యూనిట్లు విస్తృతంగా పెరిగి ఉపాధి, ఉత్పత్తి రంగాల్లో ప్రభావాన్ని చూపుతున్నాయి. చిన్న పరిశ్రమల దినోత్సవం చరిత్రను పరిశీలిస్తే 2000వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ రంగం కోసం సమగ్ర విధాన ప్యాకేజీని ప్రకటించింది. రుణ సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సాంకేతిక సహాయం వంటి అంశాలు ఆ ప్యాకేజీలో భాగమయ్యాయి. ఆ సందర్భంలో ఆగస్టు 30న ఢిల్లీలో జాతీయ సదస్సు జరిగింది. దేశ వ్యాప్తంగా ఉన్న చిన్న పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఈ రంగానికి చారిత్రక మలుపు తీసుకొచ్చింది. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 30ని చిన్న పరిశ్రమల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారు. చిన్న పరిశ్రమలు భారతదేశ ఆర్థికాభివృద్ధిలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి. వ్యవసాయ రంగం తరువాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న రంగం ఇదే. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి అందిస్తున్నాయి. దేశ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 30 శాతం వాటా ఈ రంగానిదే. తయారీ, సేవల రంగాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారత దేశం నుంచి జరిగే ఎగుమతుల్లో దాదాపు 40 శాతం వాటా చిన్న పరిశ్రమల ఉత్పత్తులదే. తోలు వస్తువులు, చేనేత వస్త్రాలు, హస్త కళలు, యంత్ర భాగాలు వంటి ఉత్పత్తులు విదేశీ మారక ద్రవ్యం సంపాదించడంలో ముఖ్య భూమిక వహిస్తున్నాయి. అదే విధంగా చిన్న పరిశ్రమలు దేశంలోని అన్ని ప్రాంతాల్లో విస్తరించి ఉండడం వల్ల ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. వెనుక బడిన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి. ప్రభుత్వం చిన్న పరిశ్రమల అభివృద్ధి కోసం అనేక పథకాలు చేపట్టింది. ముద్ర యోజన ద్వారా తక్కువ వడ్డీకే రుణాలను అందజేస్తూ కొత్తగా వ్యాపారాలు ప్రారంభించే ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది. 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' పోర్టల్ ద్వారా పరిశ్రమల నమోదు ప్రక్రియను సులభతరం చేసింది. 'మేక్ ఇన్ ఇండియా', 'స్టార్ట్-అప్ ఇండియా', 'వొకల్ ఫర్ లోకల్' వంటి కార్యక్రమాల ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ కొత్త అవకాశాలను కల్పిస్తోంది. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చే 'స్కిల్ ఇండియా మిషన్' కూడా చిన్న పరిశ్రమల్లో ఉపాధి పొందేందుకు దోహదం చేస్తోంది. ఈ దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా సదస్సులు, వర్క్‌షాప్‌లు, అవార్డుల ప్రదానోత్సవాలు జరుగుతాయి. చిన్న పారిశ్రామిక వేత్తలు, నిపుణులు తమ అనుభవాలను పంచుకుంటారు. అయితే చిన్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా అనేకం. నాణ్యమైన ముడిసరుకు కొరత, రుణ సౌకర్యాల లోపం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోవడం, గ్లోబల్ మార్కెట్ పోటీ, దిగుమతుల ఒత్తిడి వంటి సమస్యలు వాటి ఎదుగుదలకు అడ్డంకులుగా మారుతున్నాయి. ముఖ్యంగా కోవిడ్%-%19 సమయంలో అనేక చిన్న పరిశ్రమలు మూత పడటంతో ఉపాధి కోల్పోయిన కుటుంబాలు ఎన్నో. దీని ద్వారా ఈ రంగాన్ని కేవలం ప్రోత్సాహక పథకాలతో కాకుండా దీర్ఘకాల వ్యూహాలతో, మౌలిక సదుపాయాల బలోపేతంతో ముందుకు నడిపించాల్సిన అవసరం స్పష్టమవుతుంది. చిన్న పరిశ్రమల దినోత్సవం మనకు గుర్తుచేసేది... దేశ ఆర్థికాభివృద్ధి లోనూ, సామాజిక సమానత్వం సాధించడం లోనూ ఈ రంగం కీలకమైందని. పెద్ద పరిశ్రమలు ఇవ్వలేని స్థానిక ఉపాధిని చిన్న పరిశ్రమలు అందిస్తున్నాయి. సమాజంలో స్థిరత్వం, ఆర్థిక సమతౌల్యం వీటి ద్వారానే సాధ్యమవుతుంది. అందువల్ల చిన్న పరిశ్రమల అభివృద్ధి జాతీయాభివృద్ధికి అనివార్యమైన భాగమని ఈ రోజు మనందరికీ గుర్తు చేస్తుంది. పరిశ్రమాధారుల సృజనాత్మకత, శ్రమ శక్తికి ప్రభుత్వ మద్దతు లభిస్తేనే ఆత్మ నిర్భర భారత్ స్వప్నం సాకారం అవుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచి భారత దేశాన్ని ప్రపంచ పరిశ్రమల పటంలో శక్తివంతమైన స్థానంలో నిలపగల ప్రధాన అస్త్రం చిన్న పరిశ్రమలేనని ఈ దినం మనకు సంకల్పాన్ని కలిగిస్తుంది.


# బలవంతపు అదృశ్యాలు

# మానవ హక్కులపై చెరగని మచ్చలు



ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 30న అంతర్జాతీయ తప్పిపోయిన వారి దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం వెనుక ఉన్న నేపథ్యం మానవ హక్కుల చరిత్రలో ఒక గాఢమైన అధ్యాయం. 1981లో లాటిన్ అమెరికాలో సైనిక నియంతృత్వ పాలనల సమయంలో బలవంతంగా అదృశ్యమైన వారి కుటుంబాలు ఈ దినోత్సవానికి శ్రీకారం చుట్టాయి. ఆ సమయంలో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా స్వరం వినిపించినవారు, రాజకీయ కార్యకర్తలు, సామాజిక ఉద్యమ కారులు అనేకమంది అదృశ్యమయ్యారు. వారి కుటుంబాలు ఆవేదనతో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ, కనీసం వారి ప్రాణస్థితి గురించి అయినా తెలియజేయమని డిమాండ్ చేశాయి. కోస్టారికాలో జరిగిన మొదటి లాటిన్ అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ రిలేటివ్స్ ఆఫ్ డిటెయినీస్-డిసప్పియర్డ్ సమావేశంలో ఆగస్టు 30ను అంతర్జాతీయ తప్పిపోయిన వారి దినోత్సవంగా ప్రకటించారు. అనంతరం 2011లో ఐక్యరాజ్యసమితి ఈ రోజును అధికారికంగా గుర్తించింది. దానికి ముందే 1980లోనే ఐక్యరాజ్యసమితి "ఎన్‌ఫోర్స్‌డ్ లేదా ఇన్వాలంటరీ డిసపియరెన్సెస్‌పై వర్కింగ్ గ్రూప్"ను ఏర్పాటు చేసి, ఈ మానవ హక్కుల ఉల్లంఘనపై పరిశీలన మొదలుపెట్టింది. 2006లో "తప్పిపోయిన వారిని రక్షించడానికి అంతర్జాతీయ కన్వెన్షన్" ఆమోదించబడింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 30 అంతర్జాతీయంగా ఒక ముఖ్యమైన మానవ హక్కుల దినోత్సవంగా నిలిచింది. ఎన్‌ఫోర్స్‌డ్ డిసపియరెన్స్ అంటే ప్రభుత్వ యంత్రాంగం, భద్రతా బలగాలు లేదా ఆయుధధారులచే ఎవరినైనా బలవంతంగా అదుపులోకి తీసుకోవడం, కానీ వారి స్థితి గురించి సమాచారం ఇవ్వకపోవడం. ఇది కేవలం వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే కాకుండా, వారి కుటుంబాలను మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా పీడించే ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘన. అదృశ్యమైన వారిని వెతికే ప్రయత్నంలో కుటుంబాలు అంతులేని బాధను అనుభవిస్తాయి. వారు బ్రతికే ఉన్నారా? లేక మరణించారా? అన్న ప్రశ్నకు సమాధానం లేక, అంతులేని ఆవేదనతో రోజులు గడుపుతారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సమస్య తీవ్రంగా ఉంది. లాటిన్ అమెరికాలో 1970-80 దశాబ్దాల్లో సైనిక నియంతృత్వ పాలనల సమయంలో వేలమంది రాజకీయ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, సామాన్యులు అదృశ్యమయ్యారు. అర్జెంటీనా, చిలీ, గ్వాటెమాలా, ఎల్ సాల్వడార్ వంటి దేశాల్లో ఇప్పటికీ వేల కుటుంబాలు తమ సన్నిహితుల కోసం న్యాయం కోరుతూ పోరాడుతున్నాయి. ఆసియాలో శ్రీలంకలో గృహయుద్ధం సమయంలో, నేపాల్‌లో రాజకీయ అస్థిరత కాలంలో, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్‌లలో కూడా ఈ సమస్య విస్తరించింది. మధ్యప్రాచ్యంలో సిరియా, ఇరాక్, లెబనాన్ వంటి దేశాలలో అంతర్గత యుద్ధాలు, ఉగ్రవాదం కారణంగా లక్షలాది మంది అదృశ్యమయ్యారు. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఇలాంటి కేసులు నమోదయ్యాయి. భారతదేశంలో కూడా ఈ సమస్యను పూర్తిగా విస్మరించలేము. కాశ్మీర్ లోయ, ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లు, ఉగ్రవాదం, భద్రతా చర్యల కారణంగా అనేక కుటుంబాలు తమ సన్నిహితులను కోల్పోయిన ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. మానవ హక్కుల సంఘాలు, పౌర సమాజం, బాధిత కుటుంబాలు నిరంతరం ప్రభుత్వాలను ఒత్తిడి చేస్తూ నిజం వెలికితీయాలని, బాధితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ దినోత్సవం మనకు గుర్తుచేసేది మూడు కీలక విషయాలను. మొదట, బలవంతపు అదృశ్యాలు మానవతా వ్యతిరేక నేరమని ప్రపంచ దేశాలు ఖచ్చితంగా గుర్తించాలి. రెండవది, అదృశ్యమైన వారి కుటుంబాలకు సత్యాన్ని తెలియజేయడం, న్యాయం జరగడం, పరిహారం అందించడం ప్రభుత్వాల బాధ్యత. మూడవది, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన, రాజకీయపరమైన సంస్కరణలు చేపట్టాలి. అంతర్జాతీయ తప్పిపోయిన వారి దినోత్సవం కేవలం ఒక జ్ఞాపక దినం కాదు, అది మానవ హక్కుల కోసం జరుగుతున్న నిరంతర పోరాటానికి ప్రతీక. ఈ రోజు మౌనంగా ఉన్నా గుండెలను తాకే ప్రశ్న అడుగుతుంది - ఒక మనిషి అదృశ్యమవడం అంటే కేవలం అతని ఉనికినే కాదు, ఒక కుటుంబ ఆశలనూ, సమాజ నైతికతనూ దొంగిలించడమే కాదా? బాధిత కుటుంబాలకు సత్యం వెలుగులోకి రావడం, వారికి న్యాయం జరగడం, మానవ హక్కులు గౌరవించబడే సమాజం ఏర్పడే వరకు ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. తప్పిపోయిన వారి దినోత్సవం మనకు ఒక గాఢమైన పాఠాన్ని నేర్పుతుంది - ఎలాంటి రాజకీయ పరిస్థితులు, యుద్ధాలు, ఉగ్రవాదం, లేదా శక్తి ప్రదర్శన అయినా ఒక మనిషి ప్రాణం, స్వేచ్ఛ, గౌరవం కంటే గొప్పది కాదు. కనుక ప్రతి దేశం తమ చట్టపర, నైతిక బాధ్యతను నెరవేర్చుతూ, మానవ హక్కులను కాపాడడం అత్యంత అవసరం.

# అణు భౌతిక శాస్త్ర పితామహుడు



ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ (ఆగస్టు 30 1871 - అక్టోబరు 19 1937) న్యూజీలాండ్ కు చెందిన ఒక రసాయనిజ్ఞుడు, ఇతనికి అణు భౌతిక శాస్త్ర పితామహుడు అనే బిరుదు గలదు. రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి (1908) పొందాడు. అణువులలో శక్తితో కూడిన కేంద్రకం వుంటుందని కనిపెట్టాడు. పరమాణువులో ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్ అనే మూడు ముఖ్యమైన మూలకణాలున్నాయి. ఈ కణాలు పరమాణువులో ఏ విధంగా అమరి ఉన్నాయో తెలియజెప్పేదే పరమాణు నిర్మాణం. దీనికి సంబంధించి శాస్త్రవేత్తలు ఎన్నో నమూనాలను ప్రవేశపెట్టారు. అందులో రూథర్ ఫర్డ్ నమూనా ఒకటి. తను చేసిన ఖ- కణ పరిక్షేపణ ప్రయోగ పరిశీలనల ఆధారంగా ఈ నమూనాని ప్రతిపాదించాడు. అణువు యొక్క రూథర్‌ఫోర్డ్ నమూనా (లేదాగ్రహ మండల నమూనా, ఇదే సిద్దాంతం ఆ తరువాత బోర్ నమూనా లేదా కక్ష్యా నమూనాగా ఏర్పడడానికి దోహదపడింది) ను ప్రతిపాదించాడు. ఇతడు రూథర్‌ఫోర్డ్ ఖ-కణ పరిక్షేపణ ప్రయోగాన్ని బంగారు రేకు గుండా ఖ-కణ పరిక్షేపణ ప్రయోగంచేసి కెంద్రకం యొక్క ఉనికిని కనిపెట్టాడు. ఇతడికి 1908లో రసాయనిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. న్యూజిలాండ్ లోని నెల్సన్ లో 1871 ఆగస్టు 30న జన్మించిన రూథర్‌ఫర్డ్ కు చిన్నతనంలోనే సైన్స్ పట్ల అభిరుచి కలిగింది. పదేళ్లకే ఎలిమెంటరీ ఫిజిక్స్ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివేశాడు. న్యూజిలాండ్ విశ్వ విద్యాలయంలో స్కాలర్‌షిప్‌తో చేరిన అతడు బీఏ, ఎమ్ఏ, బీఎస్సీ డిగ్రీలు సాధించాడు. ఇంగ్లండ్ లోని కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేస్తూనే అత్యంత వేగంగా ప్రయాణించే విద్యుదయస్కాంత తరంగాలను కనిపెట్టి ప్రపంచ రికార్డు సాధించాడు. ఇరవై ఏడేళ్ల వయసులోనే కెనడాలోని మెగిల్ విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి పరిశోధనల్లో నిమగ్న మయ్యాడు. అక్కడే యురేనియం, థోరియంలాంటి రేడియోధార్మిక పదార్థాలు వెలువరించే ఆల్ఫా, బీటా వికిరణాలను ఆవిష్కరించాడు. రేడియో ధార్మిక విఘటనం నియమాలను ప్రతిపాదించాడు. ఒక రేడియో ధార్మిక పదార్థంలో ఉండే సగం పరమాణువులు విఘటనం చెందడానికి పట్టే 'అర్థ జీవిత కాలం' ను నిర్వచించాడు. ఈ సూత్రం ప్రకారం రేడియో డేటింగ్ పద్ధతి ద్వారక్వ భూమి వయస్సును కూడా కనుగొనవచ్చని చెప్పాడు. అలాగే కృత్రిమ మూలకాల పరివర్తన ద్వారా నైట్రోజన్‌ను, ఆక్సిజన్‌గా మార్చవచ్చని తెలిపాడు. ఈ పరిశోధనలకు 1908లో నోబెల్ బహుమతి అందుకున్నాడు. కెనడా నుంచి ఇంగ్లండ్ తిరిగి వచ్చిన తర్వాత పలుచటి బంగారు రేకుపై ధనావేశమున్న ఆల్ఫాకిరణాలను ప్రసరింప చేసినప్పుడు 20000 కణాలలో ఒకటి వెనక్కి తిరిగి రావడాన్ని గమనించాడు. అందుకు కారణం పరమాణువులో ధనావేశమున్న కేంద్రకం ఉండటం కారణంగా కేంద్రకంలో ఉండే ప్రోటాన్లు వాటిని వికర్షించడమేనని కనుగొన్నాడు. సూర్యుడి చుట్టూ గ్రహాలు తిరుగుతున్నట్టే, పరమాణువుల్లోని కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయని ప్రతిపాదించాడు. ఇదే రూథర్‌ఫర్డ్ పరమాణు నమూనాగా పేరొందింది. దీనినే గ్రహమండల నమూనా అంటారు. ఆ తర్వాత కేంద్రకంలో ప్రోటాన్లతో పాటు న్యూట్రాన్లు ఉంటాయని ఊహించాడు. రసాయన చర్యలతో ఒక మూలకాన్ని వేరొక మూలకంగా మార్చలేం. కానీ కేంద్రక చర్యలతో ఒక మూలకాన్ని మరొక మూలకంగా మార్చవచ్చు. స్థిరమైన మూలక కేంద్రకాలను ఖ - కణం లేదా ప్రోటాన్‌తో తాడించడం వల్ల వాటిని వేరొక మూలకాలుగా మార్చొచ్చు. ఈ ప్రక్రియను కృత్రిమ పరివర్తనం అంటారు. రూథర్‌ఫర్డ్ మొదటిసారిగా నత్రజనిని ఆక్సిజన్‌గా మార్చాడు. ఆ విధంగా ఏర్పడిన మూలకాలు కొన్ని రేడియో ధార్మికతను ప్రదర్శిస్తాయి. వాటిని రేడియో ఐసోటోపులు అంటారు. వాటిని మనం వైద్యరంగంలో, వ్యవసాయ రంగంలో, పరిశ్రమల్లో ఉపయోగిస్తున్నాం .ఆయన శిష్యుల్లో చాలా మంది నోబెల్ బహుమతులు సాధించడం విశేషం. అనేక అవార్డులు సాధించిన ఆయన గౌరవార్థం 104 అణుసంఖ్య ఉన్న మూలకానికి రూథర్ ఫోర్డియం అని పేరు పెట్టారు.

# సెట్లో శ్రమ ... బడ్జెట్‌లో భారం

తెలుగు సినిమా పరిశ్రమలో ఇటీవలి కాలంలో సినీ కార్మికుల వేతనాల పెంపుదల అంశం మళ్లీ ప్రధాన చర్చా విషయమైంది. దాదాపు 24 విభాగాలకు పైగా చెందిన టెక్నీషియన్లు, కూలీలు, సహాయక సిబ్బంది ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో జీవన వ్యయాలకు సరిపడేలా వేతనాలు పెంచాలని గళం ఎత్తుతున్నారు. ప్రస్తుతం సెట్ కార్పెంటర్‌లు రోజుకు సగటు రూ. 1,200 నుండి రూ. 1,500 వరకు, లైటింగ్ అసిస్టెంట్లు రూ. 1,000 నుండి రూ. 1,400 వరకు, మేకప్ ఆర్టిస్టులు రూ. 1,500 వరకు, డ్రైవర్లు రూ. 1,200 వరకు, జూనియర్ ఆర్టిస్టులు రోజు రూ. 800 నుండి రూ. 1,000 వరకు వేతనం పొందుతున్నారు. అయితే పెరుగుతున్న కిరాయిలు, ఆహార ధరలు, వైద్య ఖర్చులు, పిల్లల విద్య వ్యయాలను దృష్టిలో ఉంచుకుని, ఈ వేతనాలను కనీసం 30 నుండి 50 శాతం వరకు పెంచాలని కార్మికులు కోరుతున్నారు. అంటే, సెట్ కార్పెంటర్‌ల వేతనం రూ. 1,800 నుండి రూ. 2,200కు, లైటింగ్ అసిస్టెంట్లది రూ. 1,500 నుండి రూ. 2,000కు, జూనియర్ ఆర్టిస్టులది రూ. 1,200 వరకు పెంచాలని డిమాండ్ ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలన్న ఉద్దేశంతో సినీ కార్మిక సంఘాలు ఇటీవల పలు సమావేశాలు నిర్వహించి, వేతనాల పెంపు అంశాన్ని నిర్మాతల మండలికి అధికారికంగా వినిపించాయి. సమ్మెకు దిగే పరిస్థితులు రాకూడదని కోరుకుంటూ ఒక గడువు విధించి, ఆ లోగా పెంపు అమలు చేయకపోతే షూటింగ్‌లు నిలిపి వేస్తామని హెచ్చరించారు. నిర్మాతల మండలి ఈ డిమాండ్‌ను ప్రారంభంలో జాగ్రత్తగా స్వీకరించింది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా నిర్మాణ ఖర్చులు భారీగా పెరిగాయని, డిజిటల్ ప్రమోషన్ వ్యయాలు, మల్టీప్లెక్స్ పంపిణీ శాతం, ఒటిటి పోటీ, విదేశీ చిత్రాల ప్రభావం వల్ల ఆదాయంపై ఒత్తిడి ఉందని నిర్మాతలు వాదించారు.

# బీరం విద్యా సంస్థల్లో ఘనంగా క్రీడా తెలుగు బాషా దినోత్సవ వేడుకలు





## తెలుగు కనపడాలి- తెలుగు వినపడాలి

### బీరం సుబ్బారెడ్డి

**వైఎస్ఆర్ కడప జిల్లా ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** విశ్వవిఖ్యాత,హాకీ క్రీడాకారుడు, భారత హాకీ ఇంద్రజాల నైపుణ్యాన్ని ప్రపంచమంతటా చాటి చెప్పి, దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.తీయనైన భాష -తల్లి భాష,అమ్మ భాష- కలువ రేకులాంటి భాష,అక్షరాల భాష- కమ్మనైన పద కళ గల భాష తెలుగు భాష అటువంటి కమ్మని తెలుగు భాష దినోత్సవాన్ని వ్యవహారిక భాష ఉద్యమకర్త అయిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా బీరం పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల అధినేత కడప జిల్లా బిజెపి నాయకులు అయిన బీరం సుబ్బారెడ్డి క్రీడా పథకాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మైదానంలో విద్యార్థులు హౌస్ వైజ్ పీఈటిల ఆధ్వర్యంలో కవాత్తు నిర్వహించడం జరిగింది. క్రీడాజ్యోతిని వెలిగించారు. తర్వాత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ నేడు జాతీయ క్రీడా దినోత్సవం తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగు భాష కోసం గిడుగు రామమూర్తి పంతులు చేసిన కృషిని వారు విద్యార్థులకు వివరించారు.బీరం విద్యాసంస్థల డైరెక్టర్ వారికి స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ బీరం విద్యాసంస్థల్లో చదువుతోపాటు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యతను ఇవ్వడం ఆశాజనకంగా ఉందనిఇంత మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్న ఘనత బీరం పాఠశాలదే అని, ఇన్ని సదుపాయాలున్న బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో పిల్లల చదవడం వారి అదృష్టం అని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాముఖ్యత ఇచ్చి ఆటల్లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బీరం పాఠశాల పేరును నిలబెట్టాలని వారు తెలిపారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగు ఉపాధ్యాయుల ప్రసంగాలతో సభను జయప్రదం చేశారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియాలోనే బెస్ట్ చీఫ్ మినిస్టర్ సర్వేలో మూడవ స్థానంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

**అభివృద్ధి .సంక్షేమం రెండు చంద్రబాబు నాయుడు గారికి రెండు కళ్ళు లాంటివి**

**అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించడంలో ఆంధ్రరాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాలలో కూడా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనకు ప్రతి ఒక్కరూ ది బెస్ట్ సీఎం ఇన్ ఆంధ్ర**

**గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**




**రాయచోటి ఆగస్టు 29 ప్రజా జ్యోతి** సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడం వల్ల అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండింటికి ప్రాధాన్యత ఇవ్వడంలో చంద్రబాబు నాయుడు గారికి మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో కూడా మద్దతు లభిస్తుందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు శుక్రవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నిర్వహించిన మూడ్ ఆఫ్ నేషన్ ఇండియాలోనే బెస్ట్ చీఫ్ మినిస్టర్ సర్వేలో మూడవ స్థానంలో చంద్రబాబు గారు ఉండడం మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు ఆగస్టు 2024లో ఐదవ స్థానం నుంచి ఫిబ్రవరి 20 25 లో నాలుగవ స్థానం నుంచి తాజా సర్వేలో మూడో స్థానంలో గౌరవముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు సూపర్ సిక్స్ పథకాలలో పెన్షన్లు.. తల్లికి వందనం అన్న క్యాంటీన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు అన్నదాత సుఖీభవ ప్రత్యేక డిఎస్సి నిర్వహించి 16,347 టీచరు పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టడం వల్ల సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయని తెలిపారు.చంద్రబాబు నాయుడు గారు ఆయన చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి బెస్ట్ చీఫ్ మినిస్టర్ గా వెల్లడించినందుకు ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని తెలుగుదేశం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు మద్దతు పలికి ప్రజల్లో అభాసు పాలు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.

# శ్రీ సత్య సాయి స్కూల్ లో అంగరంగ వైభవంగా తెలుగు భాషా దినోత్సవం








**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 29** వెల్దుర్తి లోని శ్రీ సత్య సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ జి.వి. రమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థుల సమక్షంలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. హెడ్మాస్టర్ గఫూర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కువ మంది మాట్లాడే భాషలలో తెలుగు నాల్గవ భాషగా గుర్తించబడింది. అందుకే తెలుగును ఇటాలియన్ ఈస్ట్ గా పిలుస్తారు. గిడుగు వెంకట రామమూర్తి గ్రాంధిక భాషను వ్యవహారిక భాషగా మార్చడానికి ఆవిరల కృషి సలిపి తెలుగు భాషా ఉద్యమ పితామహుడుగా పేరుగాంచారు . గిడుగు రామమూర్తిని ఆదర్శంగా తీసుకొని మనమంతా మన తెలుగు భాషను కాపాడుకుంటూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలన్నారు. తెలుగు ఉపాధ్యాయులు పి.అయ్య స్వామి మాట్లాడుతూ భాషలందు తెలుగు లెస్స అన్నారు. అమ్మ భాష తెలుగు అమృత భాష తెలుగు మధురమైన భాష తెలుగు తేనెకంటే తీయనైనది తెలుగు. ఇటువంటి తెలుగు భాషను ప్రపంచ భాషగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తెలుగు భాష గురించి ఉపన్యసిస్తూ, తెలుగు భాష గొప్పతనాన్ని పాటల రూపంలో నిర్వచిస్తూ నృత్య ప్రదర్శన గావించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థినీల నృత్యాలను చూసి ఎంతగానో సంతోషించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తిప్పారెడ్డి, ఏవో ప్రభాకర్ రాజు, ఉపాధ్యాయులు నూరు భాష, మహబూబ్ బాషా, పి.అయ్య స్వామి, నాయకంటి సుబ్బన్న, మద్దిలేటి, పిఈటి పి.పరుశురాం, ఉపాధ్యాయునిలు, నఫీజా, చైతన్య, జ్యోతి, కె.జయలక్ష్మి, షాహిన్, శివలక్ష్మి, బి.జయశ్రీ, ఏ.సుజాత, రేష్మ, వి. సుజాత, రోజా బి, సులోచన, ఫాతిమా మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల సమస్యల పరిష్కారం కోసం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్

**(ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 29** కర్నూలు జిల్లాలో ఉల్లి ధర పూర్తిగా పడిపోయిందని ఒక కిలో ఐదు రూపాయల ప్రకారం వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక కేజీ 12 రూపాయల ప్రకారం వ్యాపారస్తులు కొనుగోలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు బజారులు ఇప్పుడు ఒక కిలో ఉల్లి రిటైల్ మార్కెట్లో 25 రూపాయల ప్రకారం అమ్ముతున్నారు కనీసం ఒక కింటం ?3000 ప్రకారం ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం జిల్లా కార్యదర్శి పిప్పన్న గౌడ ఒక ప్రకటనలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఉల్లి రైతుల సమస్య పరిష్కారం కోసం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు ఉల్లికి ఒక ఎకరానికి పెట్టుబడి 1 లక్ష 50 వేల రూపాయలు అవుతుంది ఉల్లి పంటకు పెట్టుబడి ఎక్కువ రసానికి ఎరువులు, వాహనాల బాడుగలు, డీజీలు పెట్రోలు, కూలీలు అన్ని కలిపి ఒక ఎకరాకు 1 లక్ష 50 వేల రూపాయలు వ్యవసాయానికి పెట్టుబడి అవుతుంది ఈ లెక్కన ఒక క్వింటాల్ ఉల్లి 1200 రూపాయలు కొనుగోలు చేయమని చెప్పడం చంద్రబాబు యొక్క అజ్ఞానాన్ని నిదర్శనం అన్నారు ఏ పంటకు ఎంత పెట్టుబడుతుందో సరైన అవగాహన చంద్రబాబునాయుడుకు లేదు ఆయనకు సలహాలు ఇచ్చే వ్యవసాయ అధికారులకు లేదా రెవెన్యూ అధికారులు కూడా లేదు . ఇప్పుడు మార్కెట్లో ఒక క్వింటాల్ 500 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు ధర గిట్టుబాటు కాక రైతులు ఉల్లి పంటను పశువులకు మేత కొరకు వదిలేస్తున్నారు. రోడ్లమీద పారబోస్తున్నారు కావున ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఒక క్వింటాల్ 3000 రూపాయలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి ధరలు తగ్గించి వేస్తున్నారు ఒక క్విటల్ 500 రూపాయల ప్రకారం రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో మార్కెట్లు అమ్ముతున్నారు స్థలం లేక సరైన గోడౌన్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు వ్యవసాయానికి తెచ్చిన పెట్టుబడి అప్పులు వడ్డీలు ఎక్కువవుతున్నాయి కావున ఈ ప్రకారం రైతుకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. ప్రభుత్వం ఈ విషయాలన్నీ కూడా గమనించి కూడా ఉల్లి రైతులను ఆదుకోవడం లేదు కర్నూలు జిల్లాలో వ్యవసాయ మార్కెట్లో ఉల్లి నిలువలు ఉన్నాయి వీటి కొనడానికి వ్యాపారస్తులు ముందుకు రాకపోవడం బాధాకరం అన్నారు ఉల్లి పంట ఎక్కువ రోజులు నిల్వ ఉండదని కావున ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించి గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు సిండికేట్ గా ఏర్పడిన వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు

## అన్నమయ్య జిల్లా మాకు వద్దు కడప జిల్లానేమాకు ముద్దు లేకుంటే మాకు సపరేట్ గా బ్రహ్మంగారి జిల్లా చేయండి




**గోపవరం ఆగస్టు 29( ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం బద్వేల్ లో 10 గంటలకు నాలుగు రోడ్ల సెంటర్లో ప్రజా సంఘాలు కలిసిపెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు అన్నమయ్య రాజంపేట జిల్లాలో బద్వేల్ నియోజకవర్గం కలప వద్దు మాకు బ్రహ్మంగారి జిల్లా గా బద్వేల్ ను జిల్లా కేంద్రంగా ఏర్పరిచి నెల్లూరు జిల్లాలో ఉండే ఉదయగిరి ఆత్మకూరు ను కడప జిల్లాలో ఉండే మైదుకూరు. ఖజీపేట.చెన్నూరు. బ్రహ్మంగారిమఠం ను కలుపుకుంటూ. ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు ను బద్వేల్ నియోజకవర్గం ని కలుపుకొని మాకు బ్రహ్మంగారి జిల్లాను ఏర్పాటు చేయాల్సిందిగా ప్రజాసంఘాలు నాయకులు కలిసి ఈరోజు ధర్నా చేయడమైనది మాకు అన్నమయ్య జిల్లా రాజంపేట వద్దు బ్రహ్మంగారి జిల్లా ముద్దు అనే నినాదంతో.ధర్నా చేయడం జరిగింది. ఒకవేళ మాకు బ్రహ్మం గారి జిల్లా చేయలేని పక్షంలో మా నియోజకవర్గం కడప జిల్లాలోనే ఉంచండి అని వారు డిమాండ్ చేశారు బలవంతంగా అన్నమయ్య జిల్లాలో బద్వేలు నియోజకవర్గం కలపడానికి మీరు ప్రయత్నిస్తే ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం. అని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రజా సంఘాలు. ప్రజలు. విద్యార్థులు .నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మయ్య వాగు వరద".. పై అధికారులను ఆదేశించిన తంగిరాల సౌమ్య



**కంచికచర్ల, ఆగష్టు 29 - ప్రజాజ్యోతి** కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన లక్ష్మయ్య వాగు ఉధృతిగా ప్రవహించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. వాగు ఉధృతి కారణంగా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా సమగ్రంగా చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామంలో నీటి నిల్వల వలన జ్వరాలు, అంటువ్యాధులు వ్యాపించకుండా తక్షణమే శుభ్రతా చర్యలు చేపట్టాలని, గ్రామంలో ఆరోగ్య సిబ్బందిని మరింతగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సకాలంలో వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం,భద్రత పట్ల ఎల్లప్పుడూ శ్రద్ధ చూపే విధంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య మరల తన కర్తవ్య నిబద్ధతను చాటుకున్నారు. కార్యక్రమంలో కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మరియు కూటమినేతలు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఇంజనీరింగ్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహణ



**రాయచోటి ఆగస్టు 29 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు, గిడుగు రామమూర్తి పంతులు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "తెలుగు భాష ప్రపంచంలోని అత్యంత మధురమైన, శాస్త్రీయమైన భాషలలో ఒకటి. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం తెలుగు. ఈ భాషను కాపాడటం, అభివృద్ధి చేయడం ప్రతి తెలుగు వ్యక్తి కర్తవ్యం" అన్నారు.కార్యక్రమంలో తెలుగు సాహిత్యం గొప్పతనం, కవుల కీర్తి, ఆధునిక యుగంలో తెలుగు భాష ప్రాధాన్యం వంటి అంశాలపై అధ్యాపకులు ప్రసంగించారు. కొంతమంది అధ్యాపకులు తెలుగు కవితలు, పాటలు చదివి అందరినీ ఆకట్టుకున్నారు. "తెలుగు భాషా దినోత్సవం ఒక్క రోజు పండుగ కాదు, ప్రతిరోజూ మనం తెలుగును ఉపయోగించడం ద్వారా దానిని సజీవంగా ఉంచాలి. ఆంగ్ల భాషతో పాటు మన మాతృభాషకు సమాన గౌరవం ఇవ్వాలి" అని తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు, సిబ్బంది, పాల్గొని తెలుగు భాష యొక్క వైభవాన్ని స్మరించుకున్నారు.

## మురికి కూపంలా కంచికచర్ల



**కంచికచర్ల, ఆగష్టు 29 - ప్రజాజ్యోతి** మండలకేంద్రమైన కంచికచర్లలో ఏ రోడ్డు చూసినా చెత్తాచెదారం, మురుగు నీటి కాలువలతో దుర్వాసన కొడుతుంది. ముఖ్యంగా కంచికచర్ల నుండి గొట్టుముక్కల వెళ్లే రోడ్డు పక్కన టన్నులు టన్నులు చెత్త పేర్కొని ఉంది. అలాగే ప్రభుత్వ పశువుల ఆస్పటల్ రోడ్డు నుండి విజయ రాణి కాన్వెంట్ రోడ్డు వరకు మధ్యలో రోడ్డుకి ఇరుపక్కల చెత్తాచెదారంతో పాటు మురుగు నీరు ప్రవహించడానికి వీలు లేని పరిస్థితుల్లో డ్రైనేజీ వ్యవస్థ నెలకొని ఉంది.కంచికచర్ల లో మురుగు కాలువల అధ్వాన్న పరిస్థితి ఏనాడు బాగు పడతాయనేది ఎవరికీ తెలియని విషయం. ప్రముఖ రాజకీయ నాయకుల ఇండ్ల ప్రాంతాలలో తప్ప మిగతా ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేయించని గ్రామపంచాయతీ అధికారులు. ఇలా అయితే ఈ నాయకులకు ఓట్లు వేసిన ఓటర్ల సంగతి ఏంటనీ ,ప్రజల సంగతి ఏమిటనీ ప్రశ్నిస్తున్న గ్రామస్తులు. నాయకుల ప్రసన్నం కోసమేనా ఈ గ్రామపంచాయతీ ఉంది. సామాన్యులకు పనిచేసే విధంగా ఈ గ్రామపంచాయతీ పని చేయదా అని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు.డివిఆర్ మోడల్ కాలనీ, ఇందిరా కాలనీ, జంగాల కాలనీ, వసంత కాలనీ, అంబేద్కర్ కాలనీ, అరుంధతి కాలనీ ఇలా చెప్పుకుంటూ పోతే కంచికచర్లలో పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారా లేదా అనే అనుమానం వస్తుంది. ఎక్కడి చెత్త అక్కడే మరియు ఎక్కడి మురుగు అక్కడే వర్షాలు పడుతున్నందున ఈ రెండు కలిసి ప్రజలు ఇళ్లలో నుండి బయటకు వచ్చే పరిస్థితి లేకుండా దుర్వాసన వెదజల్లుతుంది. వర్షాకాలం ఉంది తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన గ్రామపంచాయతీ అధికారులు మిన్నకుంటున్నారు. దీంతో అంటు రోగాలు వ్యాపించే ప్రమాదం ఉంది. స్వచ్ఛ ఆంధ్ర ,స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ నినాదాలకి గ్రామ పరిపాలన అధికారులు, సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు పరిమితం అయ్యారు. సర్పంచ్ మరియు ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కూటమి ప్రభుత్వంలో ప్రజల వద్దకే పరిపాలన





## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, ఆగస్టు 29 – ప్రజాజ్యోతి** నందిగామలో ప్రజా దర్బార్ ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం సూచించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజా దర్బారును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి,నందిగామ మండల ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులూ పాల్గొన్నారు. ప్రజలు నేరుగా తమ వినతులు, సమస్యలు, అభ్యర్థనలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకి తెలియజేసి పరిష్కారం కోరగా, వెంటనే స్పందించిన తంగిరాల సౌమ్య ప్రతి సమస్యను తక్షణమే నమోదు చేయించి, సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రజల ఇబ్బందులను వాయిదా వేయకుండా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం లక్ష్యం ప్రజల వద్దకే పాలన చేరేలా చూడడమేనని, ఇకపై ప్రజలు ఎటువంటి సమస్యలతో ఇబ్బంది పడకుండా ప్రజా దర్బారుల ద్వారా పరిష్కారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అంచనాలను నెరవేర్చడంలో తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.ప్రజా దర్బారులో స్థానికులు తమ గృహ, విద్యుత్, రోడ్లు, పెన్షన్లు, వైద్య సేవలు వంటి వివిధ సమస్యలను వివరించారు. వాటిపై స్పందించిన అధికారులకు ఎమ్మెల్యే సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నందిగామ ప్రజలు తమ సమస్యలు నేరుగా వినిపించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడాన్ని హర్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరం కిసాన్ ధన్ ఆరోగ్య యోజన





## మేనేజింగ్ డైరెక్టర్ పూసపాటి వెంకటరమణ

**రాయచోటి ఆగస్టు 29 ప్రజా జ్యోతి** రైతులు కిసాన్ ధన్ ఆరోగ్య యోజన భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పివి ఆర్ గ్రూప్స్ ఆర్గనైజషన్స్ పూసపాటి వెంకటరమణ తెలిపారు. ఫోన్ నెంబర్ :9063270906 రాయచోటి లోని కొత్తపేట, బోస్ నగర్ మెయిన్ రోడ్డు రాజు బుక్ స్టాల్ ఆపోజిట్ ఫస్ట్ ఫ్లోర్ ఆఫీస్ లో శుక్రవారం మండల కో ఆర్డినేటర్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సమావేశం కి ముఖ్య అతిథి గా హజరు అయి మాట్లాడుతూ కిసాన్ ధన ఆరోగ్య యోజన ప్రయోజన పథకం రైతుల కోసం ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకం. వైద్య సహాయం రైతులకు ?25,000 వరకు. రైతులకు ?50,000 లవరకు పంట నష్ట పరిహారం. 3 మూడు లక్షల వరకు ప్రమాద మరణం మరియు కవర్ చేయబడతాయి. 5 వేల రూపాయల నుండి 1 లక్ష రూపాయలు రుణ సౌకర్యం. మహిళా రైతులు లకు 30% వరకు సబ్సిడితో వ్యవసాయ పరికరాలు. ఆర్గానిక్ ఫర్టిలైజర్స్ మీద 40% వరకు సబ్సిడీ. రైతు సమూహానికి ప్రయోజనాలు – కోళ్ల పెంపకం, గోశాల, చేపల పంపకం, తేనెటి గల పెంపకం, కోల్డ్ స్టోరేజ్. గొడన్స్, మొదలుగున వాటికి రుణ వివరాల కోసం మీ మండల కోఆర్డినేటర్ ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ పార్ట్నర్ కే. ప్రభాకర్ రెడ్డి, రాయలసీమ కో ఆర్డినేటర కే. మల్లికార్జునసీనియర్ కోఆర్డినేటర్లు మురళీకృష్ణ వంశీకృష్ణ , రాయలసీమ ట్రైనర్లు మనికంఠ అన్నమయ్య కడప జిల్లా అవేర్నెస్ ప్రోగ్రాం అధికారి సంపత్, కడప జిల్లా ఇన్‌చార్జ్ సుదర్శన్ అనంతపురం ఇన్‌చార్జ్ గౌతమి దేవి శ్రీ సత్యసాయి ఇన్‌చార్జ్ భార్గవి ఆఫీస్ ఇన్‌చార్జ్ స్రవంతి, ప్రశాంతి , మేనేజర్ సాయి కుమార్, సూపర్వైజర్లు, మండల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు,

# అన్నదానం మహా పుణ్యకార్యం..

కల్పనాయిని చెరువు గ్రామం గాలంగుండ్ల వినాయక ఉత్సవ కమిటీ అద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజలో పాల్గొన్న ఏపీ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు..

వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు, లక్కిరెడ్డిపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ మరియు దిన్నేపాడు రవిరాజు గారు..

డీజేలు, బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు..



**రామాపురం ఆగస్టు 29 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కల్పనాయిని చెరువు గ్రామం గాలంగుండ్లపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు వీరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజలో గ్రామస్థుల ఆహ్వానం మేరకు వినాయకుడి పూజలో పాల్గొనడానికి విచ్చేసిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారికి, దిన్నెపాడు రవిరాజు గారికి మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ గారికి గ్రామస్తులు కోలాటం, డీజేలతో బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్దపల్లి శేఖర్ గారు వినాయకుడి పూజలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు, రాయచోటి ఇన్చార్జ్ సివి రమణ,రామాపురం మండల గౌరవ అధ్యక్షులు రమణయ్య, కృష్ణయ్య,రామాపురం మండల అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులుసుబ్బారావు,లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు బాబు,యూత్ కమిటీ వీరాంజనేయులు, రెడ్డికిశోర్, అనుష్, రాహుల్, కాశి, మహేష్, విజయభాస్కర్, రెడ్డయ్య, సాగర్, వెంకటరమణ,రామసుబ్బయ్య, శాంతన్, . సుబ్బయ్య, వంశీ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడిగా వీరశేఖర్ ఎన్నిక

**బద్వేల్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి న్యూస్)** ఒంగోలు లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలలో కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం నుండి మొదటిసారిగా రాష్ట్ర కౌన్సిల్లోకి ఎన్నిక కావడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు 1996 లో బ్రహ్మంగారిమఠం నందు పదవ తరగతి చదువుతున్న క్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యల తో పాటు పాఠశాల కళాశాల విద్యార్థి సమస్యలపై విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పనిచేసేవారని 2002లో ఏఐఎస్ఎఫ్ బద్వేల్ ఏరియా అధ్యక్షుడిగా అనంతరం చదువు కడప నగరంలో ఉంటూ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (ఎం ఏ) వరకు చదువుకుని బద్వేల్ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ కోసం పని చేస్తూ 2014 సిపిఐ ఏరియా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి నియోజకవర్గ వ్యాప్తంగా కార్మిక కర్షక వ్యవసాయ కూలీల కోసం ఉద్యమిస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తున్న క్రమంలో 2015లో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికై నాటి నుండి నేటి వరకు ఈ ప్రాంత నిర్మాణ బాధ్యతలు చూస్తూ 2016 నుండి ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడానికి భూ పోరాటాలు నిర్వహించి బద్వేలు పోరుమామిళ్ల ప్రాంతాల్లో ఐదు కాలనీలు ఏర్పడ్డానికి ప్రధాన పాత్ర పోషించానని ఈ ప్రాంతంలో ఉన్న పార్టీ నాయకులు తనకు పూర్తిస్థాయిలో సహకారం అందించడంతోనే సాధ్యమైందని ఇంకా రాబోవు రోజుల్లో ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం భూమికోసం భూపోరాటం నిర్వహించి గ్రామీణ ప్రాంతాల నివసిస్తున్న వ్యవసాయ కూలీలు దళితులు పేదలకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి రెండు సెంట్లు ఇంటి స్థలం కోసం అనేక పోరాటాలు నిర్వహించాల్సి నటువంటి పరిస్థితులు ఉన్నాయని బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయన కోరారు దశాబ్దాల తరబడి కడప జిల్లాతో మమేకమైన బద్వేల్ ప్రాంతాన్ని రాజంపేటలో కలుపుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం సరైనటువంటి చర్యకాధని కడప జిల్లాలోనే బద్వేల్ ప్రాంతం ఉండాలని ఆయన కోరారు.



## జిల్లా అడిషనల్ ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎమ్మార్పిఎస్ నాయకులు



**రాయచోటి ఆగస్టు 29 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా అడిషనల్ ఎస్పీ గారిని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో సత్కరించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగల పలు సమస్యలను అడిషనల్ ఎస్పీ గారి దృష్టికి తీసుకెల్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎపి ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, రాయచోటి నియోజకవర్గం అధ్యక్షులు సివి రమణ,రామాపురం మండల గౌరవ అధ్యక్షులు వంగిపురం రమణయ్య మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణయ్య పాల్గొన్నారు.

## ప్రముఖ భరతనాట్య కళాకారుడు డాక్టర్ కె. దేవేంద్ర పిళ్లైకి తెలుగు భాషా పురస్కారం.




**తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** యువజన అభ్యుదయం, పర్యాటక, సాంస్కృతిక శాఖలు సంయుక్తంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ భరతనాట్య కళాకారుడు డాక్టర్ కె. దేవేంద్ర పిళ్లైకి తెలుగు భాషా పురస్కారాన్ని అందజేశాయి. తిరుపతికి చెందిన ప్రసిద్ధ నాట్య గురువు, శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విశ్రాంత అధ్యాపకుడైన పిళ్లై, ఆంధ్రప్రదేశ్‌లోని పలువురు ప్రముఖ కళాకారులలో ఒకరిగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపికయ్యారు.

ఈ అవార్డు అందుకోవడంపై ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ, గిడుగు రామ్మూర్తి పంతులు గారి జయంతి రోజున ఈ పురస్కారం లభించడం ప్రత్యేకమని పేర్కొన్నారు.


## సమయపాలన ఏదీ..

**మా ఇష్టం మా ఆఫీస్. సచివాలయ ఉద్యోగులు**




**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలంలోని పలు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదని, ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారని ఆయా గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు. జొన్నగిరి,తదితర గ్రామాల్లోని సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులకు వస్తున్నారని వాపోతున్నారు. ఉదయం 11 గంటలకు హాజరవుతున్నారని, మధ్యాహ్నానికి తాళాలు వేసి దర్జాగా వెళ్ళిపోతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఉన్నత అధికారుల తనిఖీలు లేకపోవడమే దీనికి కారణమంటూ ప్రజలు విచారం వ్యక్తం చేశారు.అప్పటికి కూడా ఒకరి.. ఇద్దరు మాత్రమే వస్తున్నారని ఆయా గ్రామస్థులు తెలుపుతున్నారు.ఈ విషయంపై ఈ ఎంపీడీవో కి ఫోన్ చేయగా ఆయన ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని షోకస్ నోటీసులు జారీ చేస్తామని సచివాలయ ఉద్యోగులని హెచ్చరించారు ..

## వీధి కుక్కల భారి నుండి పట్టణ ప్రజలను కాపాడాలని వినాయక విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన డివైఎఫ్ఐ నాయకులు



**బద్వేల్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తూ చిన్నారులు ప్రజలపై దాడులు చేస్తున్న వీధి కుక్కలపై మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడాని నిరసిస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ అధికారులకు బుద్ధి ప్రసాదించాలని, వీధి కుక్కల బారి నుండి ప్రజలను చిన్నారులను కాపాడాలని వినాయక విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ..... బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచారిస్తూ వివిధ పనుల కొరకు వీధులలో తిరుగుతున్న ప్రజలపై పిల్లలపై వీధి కుక్కలు పెద్ద ఎత్తున దాడి చేసి గాయపరుస్తున్నప్పటికీ వీధి కుక్కలను నియంత్రించడంలోని గాని కుక్కలను పట్టణ వెలుపలికి తరలించడానికి అవసరమైన చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గం వైఫల్యం చెందారని వారు ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు ఆదేశాలు దేశమంతటా అమలు చేయాలని చెప్పినప్పటికీ ఇక్కడ ఉన్న మున్సిపల్ పాలకవర్గం సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయడం లేదని వారు తెలిపారు ప్రతినిత్యం కుక్క కాటుకు బలై ఎన్నో ఇబ్బందులు గురవుతున్న పట్టణ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ లేదని కుక్కకాటు గురై సందర్భంగా కమీషనర్ గారు హడావుడి చేసి కంటి తుడుపు చర్యలు తప్ప శాశ్వత ప్రతి అధికన వీధి కుక్కలను నియంత్రించుటకు అవసరమైన చర్యలు చేపట్టడం లేదని వారి విమర్శించారు వినాయకుడు స్వామి స్పందించి మున్సిపల్ అధికారులు మరియు పాలకవర్గానికి బుద్ధి ప్రసాదించి పట్టణ ప్రజలను కాపాడాలని కుక్కల బారి నుండి విముక్తి పొందాలని వారు కోరారు లేనిపక్షంలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్,పట్టణ నాయకులు ఓబుల్ రెడ్డి, షబ్బీర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో 3.వ రోజు కొన సాగుతున్న వినాయక నిమజ్జన ఉత్సవం



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 29** కర్నూలు లో ప్రశాంతంగా కొనసాగేలా భద్రతా చర్యలు చేపట్టిన కర్నూలు జిల్లా పోలీసులు. ప్రజలు ఇదే స్ఫూర్తిని 5 వ రోజు, 9 వ రోజు జరిగే నిమజ్జన ఉత్సవాలలో కొనసాగించాలి. జిల్లాలో 3 వ రోజు వినాయక నిమజ్జన ఉత్సవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి . ఈ రోజు జిల్లా వ్యాప్తంగా 2,757 విగ్రహాలు ( ఆయా సబ్ డివిజన్ లలో కర్నూల్ 612, ఆదోని 143, ఎమ్మిగనూరు 832, పత్తికొండ 1170) నిమజ్జనం జరిగే ప్రాంతాలలో పోలీసు అధికారులు, సిబ్బంది పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి తెలిపారు.నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీసు అధికారులను,సిబ్బందిని ఆదేశించామన్నారు. నిమజ్జనం ప్రాంతాలకు చిన్నపిల్లలు, వృద్దులను దూరంగా ఉంచే విధంగా గణేష్ ఉత్సవ నిర్వహకులు చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక మండపాలలలో , వినాయక విగ్రహాలు తరలించే సమయంలో వర్షం కురిస్తే విద్యుత్తు తీగల దగ్గర ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జనం ఉన్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని నిర్వాహకులకు సూచించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే స్ధానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని జిల్లాఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే స్థానిక పోలీసుస్టేషన్ లో గాని డయల్ 100 లేదా డయల్ 112 నెంబర్ కు కాల్ చేయాలని తెలియజేశారు

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా కామ్రేడ్ బి గోవింద్,సిపిఐ ప్రజా సంఘం జనసేవ దళ్ నుండి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా మురళీకృష్ణ ఎన్నిక




**గుంతకల్లు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** సిపిఐ28 వ రాష్ట్ర మహాసభల ఒంగోలులో ఈనెల 20 నుంచి 25 వరకు జరిగిన ప్రతినిధుల మహాసభల్లో మొట్టమొదటి సారిగా గుంతకల్లు సిపిఐ పార్టీ నుండి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా కామ్రేడ్ బి గోవింద్,సిపిఐ ప్రజా సంఘం జనసేవ దళ్ నుండి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా రెండవసారి మురళీకృష్ణ ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం గుంతకల్లు సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుకామ్రేడ్ గోవింద్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఎం.వీరభద్ర స్వామి మాట్లాడుతూ సిపిఐ పార్టీ 28వ రాష్ట్ర మహాసభలో ఒంగోలు పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని, భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పండుగ వేడుక లను రెడ్ వాలంటీర్స్ వివిధ కళా నైపుణ్యం కలిగిన ప్రజా నాట్యమండలి వారి సాంస్కృతి కళాకారుల వృత్యాలతో ఈ మహాసభలు ర్యాలీ ఆనందోత్సవాలతో బహిరంగ సభ వరకు సాగింది. ముఖ్య ఆహ్వానితులుగా జాతీయప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా,సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ నారాయణ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ,రాష్ట్ర సహాయ కార్యదర్శిలు జేవి సత్యనారాయణమూర్తి, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు కామ్రేడ్ డి.జగదీష్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అక్కినేని వనజ, గుజ్జుల ఈశ్వరయ్య తదితరులు నేతృతంలో ఈ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది.ఈ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా అనేక వేలాది మంది కామ్రేడ్లతో ర్యాలీ జరిగిం ది.అనంతరం బహిరంగ సభలో ప్రధానంగా స్వర్గీయ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సంతాప నివాళులు అర్పించారు.తద నంతరం బహిరంగ సభలో నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలన గురించి,,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలిస్తున్న విధి విధానాలు,సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని, మంచి పరిపాలన అందించా లని. స్మార్ట్ మీటర్లు విధానాన్ని రద్దు చేయాలని పలు అంశాల పై ఘాటుగా సవాలు విసిరా రు.అదేవిధంగా ప్రతినిధుల మహాసభలలో రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా వెనుకబడి నటువంటి సమస్యలను పరిష్కరించాలని దాదాపుగా 40 అంశాలుపైన తీర్మానం చేయడం జరిగింది.ప్రధానంగా విశాఖఉక్కు పరిశ్రమను ప్రైవే టీకరణ ఆపాలని. గుంతకల్లు లో ఏసీఎస్ మిల్లును పరిశ్రమ లో తెరిచి టెక్స్టైల్స్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని,రాగుల పాడు దగ్గర తూము ఏర్పాటు చేసి గుంతకల్లు గుత్తి పామిడి మండలాల్లో ఉన్న చెరువులకు కుంటలకు త్రాగునీరు సాగు నీరు ఇవ్వాలని,కసాపురం బ్రిడ్జి పై ఓవర్ బ్రిడ్జి నిర్మించా లని, ధర్మవరం గేటు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల ని, తీర్మానం చేయడం జరిగింది.కావున ఈ అంశాల పైన సిపిఐ పార్టీ సుదీర్ఘ పోరాటాలు చేస్తుందని. తెలిపారు.రాష్ట్రపార్టీలో మంచి అవకాశాలు ఇచ్చినందుకు, సిపిఐ రాష్ట్ర సమితి కి, మరియ జిల్లా పార్టీకి నా హృదయపూర్వక ధన్యవా దాలు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాను.ఈ పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్నవారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్. సిపిఐ పట్టణ సహకార దర్శి ఎస్ఎండి గౌస్,సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు, దాసరి శ్రీనివాసులు, వెంకట నాయక్, సూర్య నారాయణ,డైమండ్నూరు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను ఔన్నత్యం కాపాడాలి.






**పోదూరు, ఆగస్టు 29,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడాలని హెచ్ యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, గిడుగు వెంకట రామమూర్తి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు తల్లి, గిడుగు రామమూర్తి గారి చిత్రపటాలకు సూర్య కుమార్, ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు పుష్పమాలలను వేశారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడి చాటి చెప్పే బాధ్యత ప్రతీ తెలుగు వారిపైనా ఉన్నదని అన్నారు. పాఠశాల 5వ తరగతి విద్యార్థిని గుడాల టాబు శ్రీలక్ష్మి తెలుగు తల్లి వేషధారణలో అలరించింది. బ్రిటీషు పాలనా కాలంలో నాణెముల విలువను తెలుగు భాషలో ముద్రించి చలామణిలో ఉంచిన అణా, రెండు అణాల నాణెములను సూర్య కుమార్ ఈ సందర్భంగా ప్రదర్శించారు. విద్యార్థులు తెలుగు గేయాలను, పద్యాలను అలపించి తెలుగు తల్లిని కీర్తించారు.

## అమరవీరుల త్యాగం మరువలేనిది.

**పోదూరు, ఆగస్టు 29,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**గత 25 ఏళ్ల క్రితం జరిగిన విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను మరువలేనివని నిత్యం స్మరించుకుని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం పోడూరు మండలకార్యదర్శి కాకర వెంకటేశ్వర్లు అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు సినిమాహాల్ సెంటర్లో విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా గురువారం ప్రతిజ్ఞ దినం పాటించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు ముందుగా విద్యుత్ ఉద్యమ అమరవీరులు కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి విద్యుత్ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు అర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటమీ ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ బారాలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ఆదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను, టిడిపి కూటమి ప్రభుత్వం కూడా ప్రజలపై బలవంతంగా రుద్దుతుందని, ఫలితంగా ప్రత్యేకించి పేద మధ్యతరగతి ప్రజల చిన్న మధ్య తరహా పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బూరాబత్తుల వెంకట్రావు, వి మోహన్, కవురు శ్రీను, కే



భద్రం,గండికోట వెంకన్న, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## రూ 1,08,800 ల కు వేలం పాటలో గణనాధుని లడ్డు దక్కించుకున్న మారెళ్ళ లక్ష్మి కాంత్ రెడ్డి



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల పరిధిలోనే కడమ కుంట్ల గ్రామంలో గణనాథుని లడ్డు ను మారెళ్ళ వెంకటరామిరెడ్డి కుమారుడు లక్ష్మీకాంత్ రెడ్డి రూ 1,08,800 ల కు వేలం పాట పాడి గణనాథుని లడ్డు ను దక్కించుకున్నారు. శుక్రవారం కడమకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డుకు నిర్వాహకులు వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగా పోటాపోటీగా గణనాథుని లడ్డు కోసం వేలంపాట జరిగింది. ఈ వేలంపాటలో మారెళ్ళ లక్ష్మీకాంత్ రెడ్డి రూ 1,08,800 ల కు వేలం పాట పాడి గణనాథం లడ్డు దక్కించుకున్నారు. మండలంలో అత్యధికంగా లడ్డు వేలంపాట పాడినది కడమకుంట్ల గ్రామంలో జరిగింది .ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని దయాదాక్షణం గ్రామం పై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖశాంతంగా, ప్రశాంతంగా ఉండేందుకు గణనాథుడు కరుణించాలని తాను గణనాథుని లడ్డును వేలంపాటలో దక్కించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రకాశ్ రెడ్డి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ నుండి గుడిమెట్ల వెళ్లే దారిలో పైప్ లైన్ గొయ్యి పూడ్చరా





**నందిగామ, ఆగష్టు 28 – ప్రజాజ్యోతి** నందిగామ నుండి గుడిమెట్ల వెళ్లే దారిలో లో నిత్యం రద్దీగా ఉండే పాత బైపాస్ జంక్షన్ వద్ద మంచినీటి పైపు మరమ్మత్తుల నిమిత్తం మున్సిపల్ అధికారులు సుమారు 5 అడుగుల గొయ్యిలు ఎడమ పక్కన కుడి పక్కన తవ్వి నిర్లక్ష్యంగా వదిలేశారు. దాదాపు నాలుగు ఐదు రోజుల నుండి పాదాచార్యులకు వాహనదారులకు రాకపోకలకు అంతరాయంగా మారింది. ఏమాత్రం వాహనదారులు అప్రమత్తంగా లేకపోతే గోతిలో పడి వికలాంగులు కావటం ఖాయం అని ప్రజలు బహాటంగా చెప్పుకుంటున్నారు .ఒక పక్కన వర్షం ఎప్పుడు ప్రమాదం జరిగిద్దంటూ బిక్కుబిక్కున వాహనదారులు రాకపోకలు చేస్తున్నారు. కనీసం సేఫ్టీ బార్కెట్స్ కూడా పెట్టకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.పోతే మనవి కాదుగా ప్రాణాలు అనే భావంలో అధికారులు ఉన్నట్టు ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన మరమ్మతులు నిర్వహించి ఆ గొయ్యిలను పూడ్చ వలసిందిగా పలువురు కోరుకుంటున్నారు.లేనిపక్షంలో ప్రమాదాలు జరగకుండా కనీసం సేఫ్టీ బార్కెట్స్ అడ్డు పెట్టాలని వాహనదారులు వేడుకుంటున్నారు.

## బిజెపి మాజీ మంత్రి బళ్లారి శ్రీరాములను మర్యాదపూర్వ కలిసిన గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** శుక్రవారం బళ్లారి పట్టణం నందు బిజెపి మాజీ మంత్రివర్యులు బళ్లారి శ్రీరాములు ని వారి నివాసం నందు కలిసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకుడు ఎన్.గాదిలింగే శ్వర బాబు ( చిన్న బాబు) మర్యాదపూర్వకంగా కలిశారు.

## తెలుగుదేశం పార్టీ శ్రేణులుస్త్రీ శక్తి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలి.

**పార్టీ అధ్యక్షుడు సోవేరిసుబ్బారావు పిలుపు.**



**అనంతగిరి మండలం. ఆగస్టు 29. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అరకు వేలి నియోజకవర్గం. అరకు వ్యాలీ మండలం. పద్మాపురం పంచాయతీ కేంద్రం వి.రిసార్ట్స్ ఆవరణలో శనివారము నాడు స్త్రీశక్తి కార్యక్రమం అరకు వేలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. ఏ.పీ ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ సివేరి దోన్నుదొర అధ్యక్షన జరుగు కార్యక్రమానికి అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు. క్లస్టర్ ఇన్చార్జిలు. భూత్ ఇన్చార్జులు గ్రామ కమిటీల అధ్యక్షులు. వివిధ హోదలో ఉన్నవారు తప్పక హాజరై కార్యక్రమ విజయవంతానికి సహకరించాలని. అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుసుబ్బారావుఒక ప్రకటనలో కోరి పిలుపునిచ్చారు.

## వివేకానంద ఆంగ్ల మధ్యమ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




**గుంతకల్లు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** తెలుగు భాష ఉన్నతికి అవిరళ కఅషి చేయడంతోపాటుగా తెలుగు జాతి గొప్పదనాన్ని ఖండాంత రాలకు చాటి చెప్పిన బహుభాషా కోవిదుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ని పురస్కరించుకుని శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని ఉరవకొండ రోడ్డులో గల వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల లో తెలుగు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మంజునాథ్,కరెస్పాండెంట్ ఓంకారప్ప,గురు, ప్రధానోపా ధ్యాయురాలు నాగమణి, సీఈవో శ్రీనివాస్, ప్రైమరీ ఇన్చార్జి సరోజమ్మ,అధ్యాపక బృందము గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమీగడ కన్నా, చెరుకురసం కన్నా మధురమైనది మన తెలుగు భాష అని, ”దేశభాషలందు తెలుగులెస్స” అని శ్రీకృష్ణ దేవరాయలు ప్రవచిస్తే, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా ‘నికోలో డి కాంటీ’ పేర్కొన్నార ని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి





సబ్ - యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి

**బద్వేల్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో , జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సబ్ యూనిట్ ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి, పరిసీలించి, వైద్య సిబ్బందికి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమ కాటుకు గురికాకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని తెలియచేసారు తదుపరి దోమల వలన కలుగు జ్వరాలు, వాటి నివారణ,దోమల అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, వాటి నివారణ పద్ధతులను తెలియచేయడం, తదుపరి సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ యందు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు జ్వరము, పచ్చ జ్వరము, మొదలగునవి రాకుండా ఉండాలంటే, ముందు మనందరమూ కలసి కృషి చేస్తేనే దోమలను నియంత్రణ చేయగలమని ప్రతి కుటుంభము ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రైడే, పాటిస్తే, దోమలను, గ్రుడ్డు, లార్వా, ప్యూపా, దశలోనే చంపి వేయగలుగుతామని విద్యార్థులు చేత ర్యాలీ నిర్వహించి ఉద్యార్థులకు,ప్రజలకు తెలియచేశారు , దోమ కాటుకు గురి అయ్యి వచ్చే జ్వరాలవల్ల ఆర్.ఎం.పి డాక్టర్స్, దగ్గరకు కు పోయి, ఖర్చులు పెట్టుకోవద్దని ప్రజలకు తెలియచేసారు తదుపరి డిప్యూటీ , హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, బి. యంగయ్య,ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, అందరూ కుడా, ఈ వర్షా కాల సీజన్లో దోమలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయని ప్రజలు ఎవ్వరు కూడా దోమ కాటుకు గురి కాకుండా చూసుకోవాలని ఎటువంటి జ్వరం వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని, వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని, హాస్పిటల్స్ లో అన్ని రకాల పరీక్షలు మందులు ప్రభుత్వం ఉచితముగా అందించే సేవలను అందరూ ఉపయోగించు కోవాలని, పరిసరాలు, పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి వక్కరు పాటించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, బి. యంగయ్య, హెల్త్ అసిస్టెంట్స్, శ్రీరాములయ్య, జనార్ధన్,నాగరాజామని, చైతన్య, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, వారి బృందం, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# రాజంపేట జిల్లా వద్దు బ్రహ్మంగారి జిల్లా ముద్దు

**శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జిల్లా ఏర్పాటు చేయాలి**
**బద్వేల్ పట్టణంలో ప్రజాసంఘాల డిమాండ్**




**బద్వేల్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ప్రత్యేక జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల కూడలి యందు భారీగా ప్రజలు,పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు మానవహారంగా ఏర్పడి బ్రహ్మంగారి జిల్లా కావాలని నినదించారు. సమితి అధ్యక్షుడు : అడ్వకేట్ బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి కాలజ్ఞానాన్ని తెలియజేసిన భవిష్యత్తు దార్శనికులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పేరుతో జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రస్తుతము జిల్లాల పునర్విభజన మరియు నూతన జిల్లాల ఏర్పాటు క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఎన్ డి ఏ ప్రభుత్వము తప్పనిసరిగా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలు ప్రయోజనాలు నేపథ్యంలో పరిపాలన సౌలభ్యం కొరకు బద్వేలు ,మైదుకూరు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, ఈ ప్రాంతాలకు అతి చేరువలో ఉన్న ఉదయగిరి ,ఆత్మకూరు నియోజకవర్గాలను ఏకీకరణ చేయాలన్నారు. వైసీపీ నాయకులు నల్లేరు విశ్వనాధరెడ్డి మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జిల్లాగా ఏర్పాటు చేయడం వలన నీటి వనరులు, వ్యవసాయ అభివృద్ధి జరుగుతాయన్నారు. అలాగే చంద్రబాబు గారు బద్వేలును జిల్లాగా చేసి వైద్యము, విద్య, రవాణా, రెవిన్యూ మరియు పరిపాలన సౌలభ్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉండేలా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి ప్రధాన కార్యదర్శి చంద్ర ఓబుల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కత్తి బ్రహ్మయ్య, బిజెపి నాయకులు పెద్దిరెడ్డి.సతీష్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, దళిత నాయకులు ముండ్ల పాటి.పిచ్చయ్య,కేశవయ్య, ప్రసాద్, బి.ఎస్.పి కన్వీనర్ గౌస్ పీర్, ఆర్యవైశ్య వర్తక సంఘం ప్రెసిడెంట్ కొండపల్లి చిన్న సుబ్బారావు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జిల్లా సాధన సమితి ముఖ్య బాధ్యులు మరియు కార్యవర్గ సభ్యులు ప్రజా ప్రతినిధులు వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల బాధ్యులు రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ ఇ ధనుంజయ , ప్రైవేటు పాఠశాలల సంఘ సభ్యులు రామసుబ్బారెడ్డి, సుబ్రమణ్యం యాదవ్,సాధన శ్రీనివాసులు, కుప్పాల నరసింహులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే వెల్దుర్తి నూతన కార్యవర్గం ఎంపిక






**నూతన అధ్యక్షునిగా ఎం.ఈశ్వరయ్య**

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 29** వెల్దుర్తి మండలం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు తెలుగు ప్రభ బ్యూరో చిరంజీవి కందనవోలు స్టాఫ్ రిపోర్టర్ హరి దిశా దినపత్రిక ఉమ్మడి జిల్లాల బ్యూరో నాగేశ్వరావు మొదలు నాయకులు హాజరయ్యారు. ఏకగ్రీవంగా మండల ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షునిగా ఎం.ఈశ్వరయ్య ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ, గౌరవ అధ్యక్షులు అమీర్ భాష, గౌరవ సలహాదారులు, మారెన్న, అధ్యక్షులు ఎం.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు నజీర్, అంజి,చిన్న, సహాయ ప్రధాన కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి రాజశేఖర్, ట్రెజరర్ రాజు, మెంబర్లు దస్తూ తాజ్ బాబా, శేఖర్, పాల్గొన్నారు అలాగే వెల్దుర్తి మండలాన్ని కర్నూల్ లోనే ఉండాలని, వెల్దుర్తి విలేకరులు మరియు ఇతర పార్టీలతో కలిసి జె ఎస్ సి ఏర్పాటు చేసుకొని మండలం కోసం మన వంతుగా పోరాడాలని వెల్దుర్తి మనది మన వంతు కర్నూలు జిల్లాలోనే ఉండేలా చూడాలని కర్నూల్ ఏపీడబ్ల్యూజే నాయకులకు వినతి పత్రం అందజేశారు.

## గర్భకోశ వ్యాధుల నివారణకు ఉచిత పశు వైద్య శిబిరం

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం గోరింట గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల నివారణకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 78 పశువులను ఉచితంగా పరీక్షించి ఉచితంగా మందులను అందజేసి పలు సూచనలు ,సలహాలను అందజేశారు. వీటితో పాటు లింగ నిర్ధారణ వీర్యం ఉపయోగాలు పై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ వ్యాధిగ్రస్త పశువుల నుండి నమూనాలు సేకరించి ,వ్యాధి నిర్ధారణ నిమిత్తం ప్రయోగశాలకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం డివిజనల్ ఉపసంచాలకులు డాక్టర్ బి గణపతి రావు మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలన్నారు.ఈ శిబిరాలలో పశువైద్య చికిత్సలు ,గర్భకోశ వ్యాధులకు చికిత్స ,వ్యాధి నిరోధక టీకాలు ,పశు వ్యాధి నివారణ పరీక్షలు తదితర అంశాలపై అవగాహన కలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోరింట సర్పంచ్ చింతాడ వాసుదేవ రావు , ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ,డి.ఎల్.డి. ఎ శ్రీకాకుళం డాక్టర్ సి. హెచ్ సత్యప్రకాష్ ,ప్రాంతీయ పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ జి రఘునాథ్ , ఏ.డి.డి.ఎల్ సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ కిషోర్ ,పశు వైద్య అధికారులు డాక్టర్ సుమన్ , డాక్టర్ హేమంత్ , డాక్టర్ వెంకట్రావు ,డాక్టర్ కరుణ , డాక్టర్ హేమలత ,సిబ్బంది చిరంజీవి



,వెంకటేష్, ఇందిర ,నర్సింగ రావు , గోపాల మిత్ర మురళీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో ఉన్న గొలుసును లాక్కెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తి..

**కలసపాడు ప్రజా జ్యోతి (ఆగస్టు 29)** కలసపాడు మండలం సిద్ధ మూర్తి పల్లె గ్రామానికి చెందిన పాలకొలను మల్లేశ్వరి సాయంత్రం పొలము పనులు ముగించుకొని ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా వెనక నుండి ద్విచక్ర వాహనము పై వచ్చిన , గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో నుంచి గొలుసు లాకెళ్ళారు. వెంటనే అప్రమత్తమైన మల్లేశ్వరి స్థానికులను పిలవగా వారు కలసపాడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## అన్నదానం మహా పుణ్యం

**చుక్క రాంబాబు దంపతులు**



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 29(ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి దిన్నేపాడు గ్రామం మాలపల్లిలో 6 వ వరసిద్ధి వినాయ చవితి మహోత్సవం సందర్భంగా చుక్క రాంబాబు దంపతులు మాలపల్లిలో అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా చుక్కా రాంబాబు మాట్లాడుతూ హిందువులందరికీ ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగ వాతావరణం లాగా జరుపుకుంటూ, పాటలతో, డాన్సులతో, డీజే సౌండ్ పాటలతో రాత్రి వేళలా సంబరాలు చేసుకుంటూ దేవుడు ప్రజలందరికీ వర్షాలు పడుతూ ప్రజలు సుఖసంతో వసిద్ధి వినాయక స్వామి అనుగ్రహం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ ఈశ్వరయ్య, రఘురామ, మల్లికార్జున, శివ గణపతి, శివ, చందు, అనిల్, కార్తీక్, హరి, నాగరాజా, రమేష్, మదన్, మోహన్ బాబు , వెంకటేశ్వర్లు, వాసు, సింహాద్రి, కృష్ణ, రాజన్న, రెడ్డయ్య, ఎల్లయ్య, రామాంజనేయులు, చిన్న రెడ్డయ్య, భాస్కర, అన్నదాన కార్యక్రమం విజయవంతం

## గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల పట్టణ కమిటీలను ప్రకటించిన పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి



**గుంతకల్లు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** శుక్రవారం ఆగస్టు 29వ తేదీన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్నటు వంటి మూడు మండల పట్టణ అధ్యక్షులను ప్రకటించడం జరిగిందని గుంతకల్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ దొల్తాపురం ప్రభాకర్ తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షులుగా తగరం. రామాంజనేయులుని,గుత్తి పట్టణ అధ్యక్షులుగా షేక్ సిరాజ్దీన్ ను, పామిడి పట్టణ అధ్యక్షులుగా తలారి. ఆంజనేయులు ని ప్రకటించడం జరిగింది.అలాగే నియోజకవర్గంలో ఉన్నటువంటి మూడు మండలాల మిగతా బీసీ సెల్, ఎస్టీ సెల్, మండల సెల్ మహిళా సెల్, ఐ ఎన్ టి సి సెల్ ఇలా తదితర కమిటీలను ఎన్నిక చెయ్యాలని గురువారం జరిగిన షర్మిలారెడ్డి సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ దొల్తాపురం ప్రభాకర్ కు షర్మిలా రెడ్డి చెప్పిందని దొల్తాపురం ప్రభాకర్ తెలిపారు.ఇప్పటికే కొన్ని కమిటీలు కూడా వేసి ఉన్నాను కావున ఫ్రంట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా అందరు కూడా నాకు సహకరించవల సిందిగా మిమ్మల్ని కోరుచున్నాని దొల్తాపురం ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పట్టణ అధ్యక్షులు తగరం రామాంజనేయులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, చిప్స్ భాషా,మరియు పులికి రామచంద్ర,సంఘాల తిమ్మారెడ్డి,పుల్లన్న గోవిందప్ప, గుంతకల్లు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సువర్ణ, థాయి దాసు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గార్లదిన్నె పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం



**గార్లదిన్నె ఆగస్టు 29 ప్రజా జ్యోతి న్యూస్** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలోని పోలీస్ స్టేషన్ నందు వినాయక చవితిని పురస్కరించుకొని ఈనెల 27వ తారీఖున గణపతి విగ్రహాన్ని పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసుకొని ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజించి ఈ రోజున అనగా 29వ తారీఖున గార్లదిన్నె పోలీస్ బృందం కలిసి వినాయకుని నిమర్జనం లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ గార్లదిన్నె మండలంలోని ప్రజలు ఈ మూడు రోజులు పాటు ఎటువంటి గొడవలు సృష్టించకుండా వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి సహకరించినటువంటి తన తోటి పోలీస్ బృందం మొత్తానికి మరియు గార్లదిన్నె మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనంతపురం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ల పనితీరుపై షర్మిలారెడ్డికి వినతి



**గుంతకల్లు ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** గురువారం విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రత్న భవనంలో కాంగ్రెస్ పార్టీ ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ని అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అలం నవాజ్, అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి పి. నబిరసూల్ మరియు 20 మంది గుంతకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షర్మిలా రెడ్డిని కలిసి వినతి పత్రం తో పాటు జిల్లాలోని గుంతకల్లు,కళ్యాణదుర్గం, అనంతపురం అర్బన్ మూడు నియోజకవర్గంలోని కోఆర్డినేటర్లు పనితీరుపై వైయస్ షర్మిల రెడ్డికి వివరించారు. ఈ మూడు నియోజకవర్గాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని షర్మిలారెడ్డిని వారు కోరారు.

# తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి సేవలు చిరస్మరణీయం

– తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన భాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉంది

– డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ మధుసూదన రావు




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మరణీయం అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ మధుసూదన రావు అన్నారు. శుక్రవారం నాడు పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక భాషా నిర్మాతల్లో ముఖ్యులు ,ఉపాధ్యాయులు ,వక్త , విద్యావేత్త గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మధుసూదన రావు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు భాషకు చేసినటువంటి విశేషమైన చిహ్నంగా వారి జన్మదినం అయిన ఆగస్టు 29 న తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఆధునిక తెలుగు సాహిత్య వైతాళికులలో చెప్పదగ్గ ముగ్గురు వీరేశలింగం ,గురజాడతో పాటు గిడుగు రామ్మూర్తి ఒకరని తెలిపారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో పోరాటం చేశారో ఆ ఉద్దేశ్యం మాత్రం నెరవేరడం లేదన్నారు. తెలుగు భాష కనుమరుగు అవ్వకుండా చూడాల్సిన భాధ్యత అందరిపైనా ఉందన్నారు. మాతృభాషతో అనుసంధానం అయితే మన సంస్కృతి ,సాంప్రదాయాలతో మంచి బంధం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వాసుదేవ రావు , జె. క్యూ.సి కోఆర్డినేటర్ సూర్యారావు , ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ దామోదర్ ,రవి ,హిందూ ఉపాసకులు శ్రీదేవి ,భోధన , బోధనేతర సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్రాన్ని ఆదాయ మార్గంగా మార్చుకున్నారని పలువురు ఆరోపణలు




**తాళ్లపూడి, ఆగస్టు29, ప్రజా జ్యోతి న్యూస్** పూర్వం బాటసారుల కోసం ఉచిత సత్రం నేడు డబ్బులు సత్రంగా తయారయిందని కూచిపట్ల ప్రసాద్ పలువురు గ్రామస్తులు ఆరోపించారు. నూజివీడు జమీందారు పూర్వం కల్లూరి రామభద్ర చైనులు ప్రజా ఉపయోగ కోసం గ్రామస్తుల చందాలతో బాట సారులకు ఉచిత సత్రం నిర్మిం చారని కాలక్రమేనా చైనులు కంకిపాటి శరభయ్యకు బాధ్య తలు అప్పగిస్తూ ధర్మకర్తలుగా ఉండి సత్రాన్ని ప్రజా ఉపయోగకరంగా ఉచితంగా నడపమ ని సత్రం కింది భాగంలో ఉన్న షాపులను అద్దెకిచ్చి ఆ డబ్బు లతో సత్రాన్ని నడపాలని కోరారు. అవి చాలని పక్షంలో గ్రామస్తులు ద్వారా చందాలు ఏర్పాటు చేసి గ్రామంలో ఎవరై నా ఆ సత్రాన్ని ఉచితంగా ఉపయోగించుకునేలా ప్రజలకు ఉపయోగపడేలా సేవ చేయా లని కోరారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ ఈ మధ్య కాలంలో ఆ భవనాన్ని ఆధు నిక భవనంగా మెరుగులు దిద్ది తయారు చేసి లాభాపేక్ష కు ఆశపడి ఫౌండర్ కి విరుద్ధంగా అద్దెలకిచ్చి సొమ్ము చేసుకుం టున్నారని ఆరోపించారు. ఇటీవల సత్రం పేరు కూడా మార్చి వేశారని అడిగే హక్కు ఎవరికీ లేదని ఎదురు తిరుగు తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న సత్రం పేరు తీసేసి ఉచిత సత్రం వ్యవస్థాపకులు అయిన టువంటి కల్లూరి రామభద్ర చైన్లు పేరు పెట్టాలని ప్రజలకు ఉచితంగా సత్రాన్ని అందుబా టు లోకి తీసుకురావాలని కోరారు. ఈ విషయంపై స్థానిక పంచాయతీ కార్యాలయంలో అధికారుల సమక్షంలో సర్దుబా టు కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి. చర్చలు సఫలమో విఫలమో కొంత సమయం వేచి చూడాలి

# సెయింట్ యూజీన్ స్కూల్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం







**తాళ్లపూడి,ఆగస్టు 29, ప్రజాజ్యోతి న్యూస్** సెయింట్ యూజీన్ స్కూల్ నందు భాషా ప్రవీణ సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు రెవ ఫాదర్ బ్రిట్టి, రెవ ఫాదర్ అరున్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో తెలుగు సాహిత్యానికి ఊపిరి పోసిన తెలుగు కవుల గురించి విద్యార్థులు వివరిం చారు. వ్యవహారిక భాషా ఉద్యమ పిత గిడుగు రామమూర్తి జయంతి కార్యక్రమాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటు న్నామని తెలుగు ఉపాధ్యాయులు మురళి తెలిపారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మండల ప్రెస్ అధ్యక్షులు విద్యావేత్త,కవి డా జె ప్రమోద్ విచ్చేసి విద్యా ర్థులకు తెలుగు భాషా గొప్పతనాన్ని, ప్రాముఖ్యతనువివరించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మురళి, సంధ్యారాణి ల ఆధ్వర్యంలో పాఠ శాల విద్యార్థులు తమ ఉపన్యాసా లు, నృత్యాలు ,నటనద్వారా తెలుగు భాషా గొప్పతనాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు

# రోడ్ల రక్షణ కోసం రైతులు సహకరించాలి ట్రాక్టర్ యజమానులకు డిటిఓ విజ్ఞప్తి



**బాపట్ల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రోడ్లపై దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు నడపవద్దని ట్రాక్టర్ యజమానులకు బాపట్ల జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి టి.కె. పరంధామ రెడ్డి సూచించారు.వరి నాట్ల సీజన్‌లో ఎక్కువ మంది రైతులు, ట్రాక్టర్ యజమానులు రోడ్లపైనే దమ్ము చక్రాలతో ప్రయాణించడం వల్ల రహదారులు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొలానికి చేరుకునే వరకు సాధారణ టైర్లతోనే ప్రయాణించి, పొలంలో దిగే ముందు మాత్రమే దమ్ము చక్రాలను అమర్చుకోవాలని, పనులు ముగిసిన వెంటనే మళ్లీ సాధారణ టైర్లను మార్చుకొని రోడ్లపైకి రావాలని కోరారు. తప్పనిసరి పరిస్థితుల్లో తక్కువ దూరం ప్రయాణించాల్సి వచ్చినప్పుడు సేఫ్టీ మెటల్ రింగ్ వినియోగించాలన్నారు. రోడ్లపై దమ్ము చక్రాలతో ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.శుక్రవారం బాపట్ల జిల్లా నగరం మండలం పరిసరాల్లో జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి పరంధామయ్య ఆదేశాల మేరకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమారి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో రెండు ట్రాక్టర్లకు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. ఈ డ్రైవ్స్ కొనసాగుతాయని, డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, అన్ని రూల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం ద్వారా మరొకరికి కొత్త జీవితం

– తాడివలస పి.హెచ్.సి ఆప్తమాలజిస్ట్ అసిస్టెంట్ రామచంద్ర రావు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** నేత్రదానం చేయడం ద్వారా మరొకరికి కొత్త జీవితం ప్రసాదించిన అవకాశం లభిస్తుందని తాడివలస పి.హెచ్.సి ఆప్తమాలజిస్ట్ అసిస్టెంట్ రామచంద్ర రావు అన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 వ తేదీ వరకు 40 వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి ఆప్తమాలజిస్ట్ అసిస్టెంట్ రామచంద్ర రావు విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు , సలహాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా విద్యార్థులకు కంటి పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. నేత్రదానం పై ప్రజల్లో చాలా వరకు అపోహలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్నవారు ,నేత్రదానం చేస్తున్నట్లు ముందుగా ప్రకటించిన వారు మాత్రమే నేత్రదానం చేయవచ్చునన్న అపోహలను ప్రతీ ఒక్కరూ విడనాడాలన్నారు. ఇటువంటి అపోహలను తొలగించేందుకు ప్రతీ ఏటా నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేత్రదానం చేయడానికి వయసు తో సంబంధం లేదని ఎవరైనా నేత్రదానం చేయవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ,సి.. హెచ్. ఓ సాయి ప్రశాంత్,పారా మెడికల్ సిబ్బంది లక్ష్మీ నారాయణ ,పాఠశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యతో పంచాయితీ వాసుల ఇక్కట్లు

– విద్యుత్ వైర్లు కాలిపోవడంతో లైదాం తెలిగడ్డ పనిచేయని మోటార్

– రెండు రోజులుగా త్రాగునీటి సరఫరాకు అంతరాయం

– విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పరిష్కారం కల్పించాలి




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** త్రాగునీటి సమస్యతో పంచాయితీ వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. నిత్యం సరఫరా చేసే లైదాం రెల్లిగడ్డ వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద వైర్లు కాలిపోవడంతో త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో గత రెండు రోజులుగా త్రాగునీటి సరఫరా చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ ఈ. ఓ కింతలి మోహన్ బాబు విద్యుత్ శాఖ ఏ .డి ,మండల ఏ.ఈ లకు పిర్యాదు చేయడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కాలిపోయిన వైర్ల స్తానంలో కొత్త వైర్లు వేయించి త్రాగునీటి సరఫరాకు ఉన్న ఆటంకాన్ని తొలగించాలని తెలిపారు. దీనికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తక్షణమే ట్రాన్స్ఫార్మర్ వద్ద కొత్త వైర్లను వేయించే చర్యలు చేపడతామని తెలియజేశారు.

## శ్రీ విజేత లో తెలుగు భాషా దినోత్సవం



**తాళ్లపూడి,ఆగస్టు 29, ప్రజాజ్యోతి న్యూస్** తెలుగు భాషా దినోత్సవం పుర స్కరించుకుని తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. విద్యార్థులు గిడుగు చిత్ర పటానికి నివాళులు అర్పిం చారు.కార్యక్రమం లో ప్రధానో పాధ్యాయులు డా జె ప్రమోద్ తాను తాళ్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన కాలంలో తెలుగు ఉపాధ్యా యులుగా పనిచేసిన చామర్తి విశ్వనాధరావు మాస్టర్ ను గిడుగు సాహితీ పురస్కారం తో గౌరవించి,సన్మానించారు. పూర్వ విద్యార్థులు గోకవరపు మాణిక్యం, కడలి కిరణ్ లు దుస్సాలువలతో విశ్వనాధరా వు మాస్టర్ ను సన్మానించా రు.పరస రాధాకృష్ణ మాస్టర్, విశ్వనాధరావు మాస్టర్ లు విద్యార్థులకు తెలుగు భాషా ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆలీ, వర్ధన్ రాజు, వెంకట్, విజయ్, కరుణ, గంగారత్నం, సలోమి, కరిష్మా, మేరీకిరణ్మయి ,చంద్రిక ,చంద్రమాలిక విద్యార్థులు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జన సమయం లో పాటించవలసిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించిన అధికారులు




**తాళ్లపూడి ,ఆగస్టు29, ప్రజాజ్యోతి న్యూస్** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు, పందిళ్ళు మరియు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి తహసిల్దార్, మండల ప్రజా పరిషత్తు అభివృధి అధికారి మరియు లతో కలిసి పంచాయతీ కార్యదర్శి లతో సమావేశం నిర్వహించడమైనది, వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం త్వరగా ప్రారంభించాలని, నిమజ్జనం రోజు రాత్రి 6.00 గంటల లోగా పూర్తి చేయాలి అని నిమజ్జనం అనుమతి ఇచ్చిన గోదావరి ఘాట్స్ వద్ద మాత్రమే చేయాలి అని, ఎవరు కూడా గోదావరి నది లోనికి వెళ్లకూడదు అని, ప్రస్తుతం గోదావరి వరద ఉధృతి ఎక్కువ ఉన్నందున వినాయక విగ్రహ నిమజ్జనం కొరకు తక్కువ మంది నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని, గోదావరి నది పరివాహక ప్రాంతము లో గజ ఈతగాళ్లు, పోలీస్, రెవెన్యూ పంచాయతీ సిబ్బందినిగస్తీనియమించాము,అని నిమజ్జనం విషయంలో ఎవరికి అయిన ఏవిధమైన ఇబ్బందులుఉన్నకార్యాలయాలలో సంప్రదించాలన్నారు

# వేలాదిమంది సందర్శకులతో సందడి కానున్న సూర్యలంక బీచ్ పర్యాటక ఉత్సవాలకు ఏర్పాట్లు

**బాపట్ల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని సూర్యలంక బీచ్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 26, 27, 28 తేదీలలో మూడు రోజుల పాటు బీచ్ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.సంగీతం, నృత్యం, బీచ్ క్రీడలు, ఫుడ్ ఫెస్టివల్, లేజర్ షోలు, గాలిపటాల ఎగరవేయడం, సాంస్కృతిక ప్రదర్శనలు, పాఠశాల విద్యార్థుల పోటీలు, సాంప్రదాయ వంటకాలు, చేనేత, మత్స్యకార జీవన విధానం, జీడిపప్పు ప్రాసెసింగ్ స్టాల్స్ వంటి ఆకర్షణలు సందర్శకులను అలరించనున్నాయి. సెప్టెంబర్ 27న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు సూర్యలంక బీచ్‌కు విచ్చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ, వేలాదిగా ప్రజలు విచ్చేయనున్నందున పర్యాటక దినోత్సవ వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బందోబస్తు, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సముద్రతీర ప్రాంతంలో సందర్శకుల భద్రతకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని, ప్రజలు శాంతియుతంగా నియమాలను పాటిస్తూ కార్యక్రమాలను ఆస్వాదించాలని



కోరారు.సూర్యలంక బీచ్‌తో పాటు రామాపురం బీచ్‌లో కూడా మూడు రోజులపాటు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, ఎస్పీ తుషార్ డూడి, పర్యాటక శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం మండల సమైక్య కార్యాలయంలో రెండు రోజులపాటు ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం పై అవగాహన...





ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 29** మన్యం గ్రామాల్లో ప్రణాళికల రూపకల్పనపై పోలవరం మండల సమైక్య కార్యాలయంలో రెండు రోజులపాటు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు ప్రారంభించారు. జిల్లా మాస్టర్ ట్రైనర్ ఐసిడిఎస్ పిఓ తులసి మాట్లాడుతూ ...ఆది కర్మయోగి అభియాన్ కింద ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్య, తాగునీరు వనరులు, వ్యవసాయం, ఉపాధి వికేంద్రీకరణ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.గ్రామాల్లో అవసరాలు, సదుపాయాలు, కార్యాచరణ , కార్యాచరణ మ్యాప్ల తదితరాలు రూపొందించడంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలన్నారు.సేవ సమర్పణ సంకల్పం ద్వారా స్పందన కరమైన పరిపాలన అందించి చిట్టా చివరి గిరిజన ప్రాంతానికి సేవలు అందించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. మండల స్థాయి శిక్షకులు డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, ఆర్డబ్ల్యూసీ ఏఈ గంగరాజు,ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి, ఫారెస్ట్ అధికారి టి. నరసింహా,ఎల్ ఎన్ డి పేట పిహెచ్సి డాక్టర్, గూటాల పంచాయతీ సెక్రటరీ తాతి విజయ కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్, ఆర్డబ్ల్యూసీ గంగరాజు, సచివాలయ సిబ్బంది వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# పాలకొల్లు మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం కాలేజీ ఆధ్వర్యంలో లండన్ డిప్యూటీ మేయర్ ఆర్యన్ ఉదయ్ కు ఘన సన్మానం.





**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం ఆగస్టు 29.** యునైటెడ్ కింగ్ డమ్ కి రాజధాని అయిన లండన్ నగరానికి ఇటీవల డిప్యూటీ మేయర్ గా ఎన్నికయిన తెలుగు తేజం ఆరేటి ఆర్యన్ ఉదయ్ ను పాలకొల్లు లజపతి రాయ్ పేటలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్, జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాలేజీ ఆవరణలో జరిగిన సభలో కాలేజీ అకాడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ మాజీ ఎమ్మెల్సీ లు అంగర రామ్మోహన్, మేకా శేషుబాబు ఎ ఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో లండన్ డిప్యూటీ మేయర్ ఆర్యన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత దేశాన్ని గతంలో చిన్నచూపు చూసేవారని మోడీ ప్రధానమంత్రి అయిన తరువాత ప్రపంచ దేశాలతో పెంచుకున్న సత్సంబంధాల వలన భారత దేశ ప్రతిష్ట ఎంతగానో పెరిగిందని అన్నారు.మన దేశంలో ముందు కులాన్ని ప్రాంతాన్ని దేశాన్ని ప్రేమిస్తారని అది సరికాదని ముందు దేశాన్ని ప్రేమించాలని అన్నారు. వినోదానికి సినిమాలను చూడవచ్చునని సినిమా హీరోల పట్ల అభిమానం చూపవచ్చునని కానీ అది పిచ్చి ధోరణిలో ఉండకూడదన్నారు.క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రీడాకారులుగా ఎదిగి క్రీడలలో రాణిస్తే సమాజం లో గౌరవం పెరుగుతుందని ఇతర దేశాలకు వెళ్లే అవకాశం వస్తుందని క్రీడలు ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అల్లు అర్జున్ రామ్ చరణ్ ప్రభాస్ వంటి వారు క్రీడాభిమానులని అన్నారు క్రీడల్లో రాణిస్తున్న సచిన్ టెండూల్కర్ బొంబాయిలోని ఒక చిన్న ఇంట్లో ఉండేవారని ఒక చిన్న కుటుంబం నుంచి వచ్చిన అతను కష్టపడి ఇండియాకు కప్పు గెలిపించి పేరు పొందటమే కాకుండా ఈరోజు లండన్ లో విలువైన భవనం లో ఉంటున్నారని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యం ఎంచుకుని ఆ లక్ష్యం సాధవకు కృషి చెయ్యాలన్నారు.అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. తొలుత కాలేజీ ప్రాంగణానికి వచ్చిన ఆర్యన్ కు విద్యార్థులు పూల వర్షం కురిపించి స్వాగతించగా స్థానిక బిజెపి నాయకులు జక్కంపూడి కుమార్ సభకు పరిచయం చేశారు. ఆర్యన్ ఉదయ్



భీమవరం సమీపంలోని తుందుర్రు స్వస్థలము కాగా ఆర్యన్ తండ్రి అరటి సత్యనారాయణ భీమవరంలో కాలేజీ లెక్చరుగా పనిచేశారని సత్యనారాయణకు ఆర్యన్ మేనల్లుడు అవుతారని తెలిపారు. చిన్న వయస్సు నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని టెన్నిస్ క్రీడాకారునిగా, కోచ్ గా లండన్ వెళ్లారన్నారు అక్కడ రాజకీయాలలో ప్రవేశించి కార్పొరేటర్ గా ఎన్నికై డిప్యూటీ మేయర్ అయ్యారన్నారు. అకడమిక్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శి గా నిలిచే రాజకీయ వ్యవస్థలలో విద్యాధికులైన వారు ప్రవేశిస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులలో ఉత్తేజం నింపటానికి ఆర్యన్ ఉదయ్ ను ఆహ్వానించామని కృష్ణ వర్మ తెలిపారు. డాక్టర్ ముచ్చెర్ల సంజయ్ మాట్లాడుతూ ఆర్యన్ వంటి వారు ఇతర దేశాలలో ఎంతో మంది ఉన్నారని వారు మన దేశ ప్రతిష్టను పెంచుతున్నారని అన్నారు. అలాంటివారు మన యువతను ప్రభావితం చేస్తారన్నారు. కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ ఆర్యన్ క్రీడాకారుడుగా రాణించడమే కాకుండా లండన్ లో డిప్యూటీ మేయర్ కావటం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ రామ్మోహన్ మాట్లాడుతూ ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ప్రజల మన్ననలు పొందడం మాములు విషయం కాదన్నారు..ఇతర దేశాలలో ఉన్న మన విద్యార్థులకు అవసరమైతే ఆర్యన్ వంటి వారు సహకరించాలన్నారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు పాపారాయుడు, టిడిపి నాయకులు జీవీ పిచ్చెట్టి బాబు బీజేపీ నాయకులు కొల్లి కొండ ప్రసాద్ స్థానిక ప్రముఖులు ఆనంద్ రాజు కాటూరి ప్రభాకర్ డిటిడిసి బాబు చేకూరి సూరిబాబు వంగా నరసింహారావు కటూరి నాగేంద్ర కుమార్ హెూమియో వైద్యులు రామకృష్ణ పరమహంస తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

## గ్రామాలలో ముగిసిన గణేష్ నిమజ్జనం.వెల్దుర్తి లోశనివారం గణేష్ నిమజ్జన కార్యక్రమం

ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం చెయ్యాలి, ఎస్సై జి.అశోక్ గారు



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 29** వెల్దుర్తి మండలంలోని గ్రామాలలో శుక్రవారం, గణేష్ నిమజ్జనం కార్యక్రమం ముగిసినది. మండల కేంద్రమైన వెల్దుర్తి లో శనివారం గణేష్ నిమజ్జ కార్యక్రమం మొదలవుతుంది మధ్యాహ్నం నుంచి సాయంత్రం 6 గంటలకు నిమజ్జనం పూర్తి చేయాలని. ఎస్సై అశోక్ తెలిపారు నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోవాలని అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పిల్లలు పెద్దలు భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయాలని మధ్యాహ్నం కల్లా కార్యక్రమాలు పూర్తిచేసుకుని నిమజ్జనానికి బయలుదేరాలని, ఆయన అన్నారు

## మినర్వా ప్రాంగణంలో తెలుగు భాష ఘనంగా దినోత్సవం జరిగింది



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** తెలుగు భాషా దినోత్సవం మరియు క్రీడా దినోత్సవం పరిష్కరించుకొని మినర్వా ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపల్ మహేశ్వరి విద్యావేత్త మరియు భాషావేత్త ఆయన గిడుగు రామ్మూర్తి పంతులు మరియు ప్రముఖ భారతీయ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ మహేశ్వరి మాట్లాడుతూ తెలుగు భాష ప్రాముఖ్యతను మరియు క్రీడల యొక్క అవశ్యకతను చక్కగా వివరించారు. తెలుగు భాష గొప్పదనాన్ని గురించి చిన్నారులు పాడిన పాటలు, చెప్పిన పద్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. క్రీడా దినోత్సవం గురించి మోక్షిత చెప్పిన విషయాలు అందర్నీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మట్టపర్తి శ్రీ లక్ష్మణ్ కుమార్, హరీష్, గఫూర్ నాగేశ్వరరావు, విజయలక్ష్మి, శాలిని, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు ఆగష్టు 29** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు శ్రీ హిమాన్షు శుక్ల శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు,1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు అమలులో ఉంటాయని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలుగు భాషను బతికించి గౌరవిద్దాం


: బాపట్ల కలెక్టర్



**బాపట్ల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలుగు భాషను బతికించి గౌరవించుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పిలుపునిచ్చారు. గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పుష్పమాలలు అర్పించారు. వ్యవహారిక తెలుగు భాషకు పితామహుడు గిడుగు రామమూర్తి చేసిన కృషి చిరస్మరణీయమని, తెలుగు పద్యం బాపట్ల జిల్లా అద్దంకిలో పుట్టిందని, తెలుగు భాష పుట్టినిల్లు బాపట్లేనని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, బెటర్ ఫర్ బాపట్ల కార్యదర్శి పి.సి. సాయిబాబు తదితరులు మాట్లాడి, తెలుగు భాష అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ భాషలందు తెలుగు లెస్స...

తెలుగు భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి




**అన్నమయ్య జిల్లా ఆగస్టు 29 ప్రజా జ్యోతి** దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించిన భాష మనదని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తెలుగు భాష లోని తియ్యదనం, మాధుర్యం, గొప్పదనం ఏ భాషలోనూ లేదన్నారు . తేనెలొలుకు భాష..మన తెలుగు భాష అని, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా తెలుగు భాష కీర్తి పొందిందన్నారు. దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా తెలుగు భాష వెలుగొందుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966 లో తెలుగును రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించిందని,తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాంలోను తెలుగును అధికారిక భాషగా గుర్తించారని, 2008 లో కన్నడ తో పాటు తెలుగును ప్రాచీన భాష గా గుర్తించారని, హిందీ , బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు అని అన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ.. ఇతర దేశాల్లోనూ పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారన్నారు.గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని వాడుక భాషలోకి తీసుకొచ్చిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి గారని, ఆయన జయంతి నాడే తెలుగు భాషా దినోత్సవం జరుపుకొవడం గర్వకారణ మన్నారు.తెలుగు భాష అభివృద్ధికి గత జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికి శ్రీకాంత్ రెడ్డి తెలుగుభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 29.** పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడేపేట లోని అల్లు వెంకట సత్యనారాయణ పురపాలక ఉన్నత పాఠశాల నందు శుక్రవారం తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 162 వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుక లు ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకట రత్నం స్వాగతం పలుకగా అధ్యక్షులు కొట్టి భాస్కరరావు అధ్యక్షత వహించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని భాషేతరులు సైతం పొగిడినందునే తెలుగు భాషను "ఇటాలియన్ ఆఫ్ థి ఈస్ట్ " అని అభివర్ణించారని భాస్కరరావు పేర్కొన్నారు ప్రధాన వక్త గా విచ్చేసిన సంస్కృతోపాధ్యాయిని శ్రీమతి అంగర నాగలక్ష్మి మానస మాట్లాడుతూ..." ఆంధ్రత్వం ఆంధ్రభాషాచ నాల్పస్య తపసహ్ ఫలమ్" అనగా ఆంధ్రత్వము, ఆంధ్రభాష ఎంతో తపస్సు చేస్తే పొందే ఫలితం తో సమానమని ఈ విషయాన్ని మనం ప్రతి రోజూ గుర్తు చేసుకుని తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని సభికులకు గుర్తు చేసుకోవాలని తెలిపారు. తెలుగులో వున్న చమత్కారాలు, పొడుపుకథలు, వాటి ప్రాముఖ్యతను తెలియజేసి సభను ఉర్రూతలూగించి సభ



మన్నన పొందారు. ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యయని శ్రీమతి చామకూరి ప్రభావతి, ర్యాలీ విష్ణు మూర్తి, తటవర్తి సుధాకర్,మాడభూషి కృష్ణప్రసాద్, కోలాటి పెద్దిరాజు, వి వి ఎస్ ఎన్ రాజు చేగొండి రంగారావు, పేరిచెర్ల ప్రతాప్ రాజు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని సభలో ప్రసంగించారు. భట్టిప్రోలు సత్యనారాయణ, చల్లాఅన్నపూర్ణేశ్వరరావు, జి ఎస్ ఎన్ మూర్తి, వామన మూర్తి, జవ్వాజి కల్యాణ్ గంటా ముత్యాల నాయుడు, మానేం బసవరాజు, ఏవీఎస్ పురపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

# 4సెప్టెంబర్ 5 రెడ్ రన్ మారథాన్





జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

**రాయచోటి ఆగస్టు 29 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్నమయ్య జిల్లా వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న యూత్ ఫెస్ట్ 2025 భాగంగా పై అవగాహనా కోసం యువత కు నిర్వహించటకు ఈ రోజు 29.08.2025 డిఎంహెచ్వో డాక్టర్ కే లక్ష్మి నరసయ్య గారి ఛాంబర్ నందు జిల్లా కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు డిఎంహెచ్వో డాక్టర్ కే లక్ష్మి నరసయ్య గారు మరియు అడిషనల్ డి ఎమ్ హెచ్ ఓ రమేష్ బాబు గారు మాట్లాడుతూ 5 కే రెడ్ రన్ సెప్టెంబర్ 2025 నెల గురువారం ఉదయం 5.30 గం కు స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నుంచి నారాయణ రెడ్డి పల్లె వరకు మరియు యూటర్న్ తీసుకుని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల రాయచోటి వరకు నిరవహించబడును. ఈ పరుగు పోటిలో పాల్గోనుటకు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయలలో చదువుతున్న 17 నుండి 25 సంవత్సరాలు వయసు గల వారు అర్హులు. ఈ పోటిలలో గెలుపొందిన పురుశులకు, మహిళలకు ట్రాన్స్ జెండర్ లకు వేరు వేరుగ మొదటి బహుమతిగా రూ.10000/-, రెండవ బహుమతిగా రూ.7000/- ఇవ్వబడును అని అడిషనల్ డిఎంహెచ్వో గారు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా పాల్గొనవలెను, ఈ పోటిలలో పాల్గొనదలచిన వారు అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయలలోని అధికారుల ద్వారా ఫారం లింక్ ద్వారా తప్పకుండ నమోదు చేసుకోవాలి. ఏమైనా సందేహాలు కొరకు మస్తాన్ క్రీడశాఖ అధికారి -7386901200, , జిల్లా సూపర్వైజర్ - 9959550368, వెంకట రావు , పి. వి విశ్వ ప్రసాద్ 9490782453, 9502374642), ప్రాజెక్ట్ మేనేజర్ .స్వాతి - 7569166129 లను సంప్రదించాలని జిల్లా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమము జాతీయ సేవ పథకం అధికారి శ్రీ. . రామ్మోహన్ రెడ్డి మరియు గుర్రప్ప గార్లు జిల్లా క్రిడా శాఖాదికారి శ్రీ. మస్తాన్, గౌస్ భాష గార్లు జిల్లా నెహ్రు యువ కేంద్ర - మై భారత్ ప్రతినిధి వెంకటేశ్వర్లు గారు, ఇంటర్ విద్య శాఖా శ్రీ రవి గారు, జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్లు కోఆర్డినేటర్ శ్రీ వెంకట రావు మరియు విశ్వ ప్రసాద్ గార్లు క్లస్టర్ ప్రోగ్రమ్ మేనేజర్ శ్రీ. . భాస్కర్ గారు , క్రిడశాఖ కోచ్ శ్రీ. శ్రీనివాస రాజు గారు మరియు మరియు సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

# గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

అడ్వెంచర్ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించేలా ప్రభుత్వంతో మాట్లాడతా

నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో మధుయాష్కి గౌడ్

అడ్వెంచర్ క్రీడాకారులకు అవార్డుల ప్రధానం

**హైదరాబాద్ :** గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ గారు పేర్కొన్నారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను శుక్రవారం హయత్ నగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుయాష్కీ గౌడ్ గారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధిక నిధులు ఖర్చు పెడుతుందని వివరించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో క్రీడలు, క్రీడాకారులను నిర్లక్ష్యానికి గురి చేశారని పేర్కొన్నారు. ఎవరెస్ట్ ఎక్కిన యువకుడు తుకారాంకు గత ప్రభుత్వం ప్రోత్సాహంకం ఇవ్వకుండా అవమానం చేసిందని, అతను ఆత్మహత్యాయత్నాన్ని కూడా ప్రయత్నిం ంచడం బాధాకరమన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడాకారులకు అన్యాయం జరగదు అన్నారు. అడ్వెంచర్ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేలా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. యువతను క్రీడలను




వైపు మళ్లించడం ద్వారా .. మత్తు పానీయాలు లాంటి చెడు వ్యసనాలకు దూరం చేయవచ్చునని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం క్రీడా కేంద్రాల పేర్లు మార్చింది తప్ప నిధులను కేటాయించలేదని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ తో కలిసి గ్రామీణ స్థాయిలో స్పోర్ట్స్ స్టేడియాలు, క్రీడా పరికరాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడ్వెంచర్ క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులను ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ టి. ఐజయ్య, అబ్దుల్లాపూర్మెట్ ఎంపీడీవో శ్రీవాణి, అడ్వెంచర్ క్లబ్ ఆఫ్ తెలంగాణ సెక్రెటరీ రంగారావు, మేరా యువ భారత్ జిల్లా అకౌంట్ ఆఫీసర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


## జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

తమ హయాంలో రాయచోటిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకునేలా క్రికెట్ స్టేడియం ను నిర్మింపచేసాం




**అన్నమయ్య జిల్లా ఆగస్టు 29 ప్రజా జ్యోతి** ప్రపంచ క్రీడా రంగంలో భారత గౌరవాన్ని మేల్కొలిపిన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా, దేశ కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎగురవేస్తున్న క్రీడాకారులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.క్రీడలు కేవలం గెలుపోటముల కోసం మాత్రమే కాదు అవి మానవ విలువలు, నిరీక్షణ, సమర్పణ వంటి గొప్ప గుణాలను తీర్చిదిద్దే వేదికలన్నారు. క్రీడల ద్వారా దేశానికి గౌరవం తీసుకువచ్చే యువత మనకు గర్వకారణమన్నారు. భారత త్రివర్ణ పతాకాన్ని అంతర్జాతీయ పోటీలలో ఎగురవేస్తున్న క్రీడాకారుల పట్టుదల, అభ్యాసం, అంకితభావం దేశ ప్రజలందరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత క్రీడల వైపు మరింతగా దృష్టి సారించాలని ఆయన కోరారు. గత జగన్ ప్రభుత్వం క్రీడారంగాన్ని అభివృద్ధి పరిచిందన్నారు. తమ హయాంలో రాయచోటిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించు కునేలా క్రికెట్ స్టేడియం ను నిర్మింపచేసామన్నారు.మేజర్ ధ్యాన్ చంద్ వంటి లెజెండ్స్ స్ఫూర్తితో ప్రతి యువ క్రీడాకారుడు ముందుకు సాగాలని, దేశ కీర్తిని మరింత ముందుకు తీసుకెళ్లాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

## లండన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శివకుమార్‌కు మాల్యాద్రి కృతజ్ఞతలు



**బాపట్ల ఆగస్టు 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** లండన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న చింతం శివకుమార్ రెడ్డి కి బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనగలూరి మాల్యాద్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బాపట్లకు విచ్చేసిన శివకుమార్‌ను రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి నివాసంలో ఆత్మీయంగా కలుసుకున్న సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ, లండన్‌లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి, ముఖ్యంగా ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆశయాలను అక్కడి ప్రజల్లో విస్తరింపజేస్తున్న శివకుమార్ కి మనఃపూర్వక కృతజ్ఞతలు అని అన్నారు. అలాగే ఆయన పేర్కొంటూ,పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎప్పుడూ కృషి చేసిన స్వర్గీయ చింతం కోటిరెడ్డి మనవడు కావడం మా పార్టీకి గౌరవకరం. శివకుమార్ పార్టీ కార్యక్రమాల్లో చూపిస్తున్న చురుకుదనం అందరికీ ప్రేరణ కలిగించేదిగా ఉంది అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు,రూ.2500 జరిమాన

కీలక తీర్పును వెలువరించిన ప్రిన్సిపాల్ డిస్టిక్ -సెషన్స్ జడ్జీ రత్న పద్మావతి


నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** భార్యను హత్య చేసిన ఘటనలో భర్త కు జీవిత ఖైదు తోపాటు రూ.2500 జరిమాన విధిస్తూ ప్రిన్సిపాల్ డిస్టిక్ ఒ సెషన్స్ జడ్జీ రత్న పద్మావతి శుక్రవారం కీలక తీర్పును వెలువరించారని ,నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కొలేరని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.వివరాల్లోకి వెళ్తే జిల్లాలోని రాయికల్ పట్టణానికి చెందిన అరిపల్లి సత్తయ్య, సుధారాణి భార్యా భర్తలు వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.సత్తయ్య ఇంటి వద్ద ఉంటూ ఏ పని చేయకుండా నిత్యం భార్యను వేధిస్తూ ఉండేవాడు.ఇదే విషయంలో భార్యాభర్తలకు తరచూ గొడవలు కావడం జరిగింది. ఈ యొక్క గొడవల కారణంగా సుధారాణి ఇంట్లో నుండి వెళ్లిపోయి వేరే దగ్గర కిరాయి ఉంటూ జీవనం కొనసాగించేది. సుధారాణి తన కొడుకుల బాగోగులు చూసుకుంటూ ఉండేది ఇది నచ్చని సత్తయ్య, సుధారాణి కి కిరాయి ఉంటున్న ఇంటికి వెళ్లి గొడవను సృష్టిస్తూ,ఎలాగైనా చంపుతానని బెదిరిస్తూ ఆమెను చేతితో కొట్టేవాడు. సుమారు 5 నెలల అనంతరం కిరాయి ఇంటిని కాలి చేసి తన సొంత ఇంట్లో భర్తతో వేరుగా ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేది.16 ఆగస్టు 2020 రోజున సాయంత్రం 4 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య గొడవ కాగా సత్తయ్య సుధారాణి ని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో పదునైన ఆయుధంతో సుధారాణి గొంతు కోసి హత్య చేశాడు.మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఆరోగ్యం నిందితుని పై కేసు నమోదు చేయగా రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీ షీట్ దాఖలు చేసి నిందితుడు సత్తయ్య(57) కోర్టులో హాజరుపరచగా సాక్షులను విచారించిన ప్రిన్సిపాల్ డిస్టిక్ ఒ సెషన్స్ జడ్జీ రత్న పద్మావతి నిందితునికి జీవిత ఖైదు తో పాటు రూ. 2,500 జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పును వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని ఎస్పీ సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లికార్జున్, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, ఎస్.ఐ ఆరోగ్యం, సీఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్,సీఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు. పోర్టుల నుండి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు






# 'మహావతార్ నరసింహ' కలెక్షన్స్.. దేశాన్ని ఏకం చేసిన గర్జన

'మహావతార్ నరసింహ' కలెక్షన్స్ పరంగా రికార్డ్ క్రియేట్ చేసింది. జులై 25న విడుదలైన ఈ యానిమేటెడ్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభించింది. సినిమా రిలీజై ఆరు వారాలు పూర్తి అయినప్పటికీ కొన్నిచోట్ల హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో రన్ అవుతుంది. దీంతో ఈ చిత్రం కలెక్షన్స్ పరంగా అరుదైన మైలురాయిని అందుకుంది. ఈ మేరకు చిత్ర యూనిట్ ఒక పోస్టర్‌ను పంచుకుంది. 'మహావతార్ నరసింహ' చిత్రం రూ. 300 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిపోయింది. ఇండియా బిగ్గెస్ట్ యానిమేటెడ్ చిత్రంగా నిలిచిందంటూ నిర్మాణ సంస్థ హొంబాలే ఫిల్మ్స్ ప్రకటించింది. దేశాన్ని ఏకం చేసిన నరసింహ గర్జన అంటూ పేర్కొంది. శ్విన్ కుమార్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయ్, చైతన్య దేశాయ్ సంయుక్తంగా 'మహావతార్ నరసింహ' యానిమేటెడ్ చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్ నుంచి అల్లు అరవింద్ విడుదల చేశారు. కేవలం తెలుగులోకే రూ. 47 కోట్ల నెట్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది.

# వాడి ప్రేమకథలో వేలు పెడితే ఇలాగే ఉంటుంది.. 'మోగ్లీ' గ్లింప్స్




రోషన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ' తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. రాజీవ్ కనకాల- సుమ వారసుడిగా చిత్రపరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన రోషన్ 'మోగ్లీ' ప్రేమకథతో వస్తున్నాడు. తాజాగా విడుదలైన గ్లింప్స్ నాని వాయిస్‌తో మొదలౌతుంది. 25 సంవత్సరాలు నిండని ఓ కుర్రాడు 30 మందిని తిండి, నిద్ర లేకుండా పరిగెత్తించాడంటూ నాని వాయిస్‌తో డైలాగ్ ప్రారంభమౌతుంది. వాడు గ్యాంగ్ స్టర్ కాదు, క్రిమినల్ కాదంటూనే వాడి కథేంటో తెలుసుకోవాలంటే మోగ్లీ చూడాలని చెప్పాడు. ఇందులో హీరోయిన్‌గా సాక్షి సాగర్ నటించారు. కలర్‌ఫోటో సినిమా దర్శకుడు సందీప్ రాజ్  ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.




# బీర్ అనేది ఒక ఎమోషన్.. ఆసక్తికరంగా తమన్నా కొత్త వెబ్ సిరీస్ ట్రైలర్

ఇటీవలే 'ఓదెల 2'తో ప్రేక్షకులను అలరించిన మిల్కీ బ్యూటీ తమన్నా ఈసారి వెబ్ సిరీస్‌తో అలరించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నటి తమన్నా బాలీవుడ్ నటి డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా వెబ్ సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్' కాలిన్, అర్చిత్‌కుమార్ ఈ వెబ్ సిరీస్‌కు సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' ఒరిజినల్ సిరీస్‌గా ఈ చిత్రం రుపొందుతుంది. ఈ వెబ్ సిరీస్ సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కార్పొరెట్ జాబ్‌లతో విసిగిపోయిన ఇద్దరు స్నేహితులు స్వయంగా బీర్ తయారు చేసి కంపెనీ పెడదం అనుకుంటారు. ఈ క్రమంలో వారికి ఎదురైన అనుభవాలు ఏంటి అనేది ఈ వెబ్ సిరీస్ స్టోరీ అని తెలుస్తుంది. కామెడీ అండ్ థ్రిల్లర్‌గా ఈ సిరీస్ రాబోతుంది.

# పెళ్లి పీటలెక్కనున్న విశాల్.. హీరోయిన్ సాయి ధన్సికతో నిశ్చితార్థం

కోలీవుడ్ అగ్ర నటుడు విశాల్, నటి సాయి ధన్సిక వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నేడు విశాల్ విశాల్ పుట్టినరోజు సందర్భంగా వీరి నిశ్చితార్థం చెన్నైలోని విశాల్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ జంట తమ ప్రేమ విషయాన్ని మే నెలలోనే వెల్లడించిన విషయం తెలిసిందే. నిజానికి ఈరోజు వీరి వివాహం జరగాల్సి ఉండగా.. నడిగర్ సంఘం భవన(తమిళ ఫిల్మ్ అసోసియేషన్) నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నందున వివాహాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. హీరోయిన్ ధన్సిక విషయానికి వస్తే.. హీరోయిన్ పక్కన జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అమ్మడు రజనీకాంత్ కబాలి సినిమాతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించడంతో అందరి కళ్లు ఈ ముద్దుగుమ్మపై పడ్డాయి. అనంతరం తమిళంతో పాటు తెలుగులో ఫుల్ బిజీగా మారింది ఈ అమ్మడు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com